నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 7-8-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి : 31 సంచిక : 4 పేజీలు : 6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికీ అందం

నేతకు యూతము నొసగగ
నేతన్నల నాదుకొనగ నియమముతో-చే
నేత దినమ్మును జరుపుచు
జాతీయత పెంచవలయు సజ్జనతతులున్

(ఆగష్టు 7 జాతీయ చేనేత దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

మహిళపైన తర్డు డిగ్రీ
మరువలేని చిత్రహింస
పోలీసులో ఎవరున్నరు
ఫ్రెండ్లీగా పరమహంస
రాజ్యంలో మార్పురాని
రక్షకభట నిలయం
తప్పొప్పుల తారుమారు
తలలుమార్చే వలయం

-వేల్పుల నారాయణ
9440433475

తెలంగాణకు భారీ పెట్టుబడులు..

రూ.839 కోట్ల పెట్టుబడికి క్రా హోల్డింగ్ ఓకే

-వీ హబ్ లో భారీ పెట్టుబడులు
-మహిళ పారిశ్రామిక వేత్తలకు నిధుల వరద
-ముందుగా రూ.42 కోట్ల పెట్టుబడులు
-రాబోయే అయిదేండ్లలో స్టార్టప్ లలో మరో రూ.839 కోట్లు
-రేవంత్ అమెరికా పర్యటనలో మరో పెద్ద కంపెనీతో ఒప్పందం

హైదరాబాద్, ఆగష్టు 6 :అమెరికాకు చెందిన వాల్ష్ క్రా హోల్డింగ్స్ తెలంగాణలో పెట్టుబడులకు సిద్ధపడింది. రాబోయే అయిదేండ్లలో వీ హబ్లో రూ.42 కోట్ల (5 మిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.



రాబోయే ఐదేళ్లలో వీ హబ్ తో పాటు తెలంగాణలో నెలకొల్పే స్టార్టప్లలో దాదాపు రూ.839 కోట్ల (వంద మిలియన్ డాలర్ల) పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. వాల్ష్ క్రా కంపెనీకి చెందిన ఫణి క్రా, గ్రేగ్ వాల్ష్, వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ప్రభుత్వం మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వీ హబ్ ను ఏర్పాటు చేసింది.

తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా వాల్ష్ క్రా ప్రతినిధులను అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలే తెలంగాణ సామర్థ్యాన్ని చాటిచెపుతున్నారని, పారిశ్రామిక రంగంలో మహిళల అభివృద్ధి సమాజంలోని అసమానతలను తొలిగిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మహిళలకు సాధికారత లేకుంటే ఏ సమాజమైనా తన సామర్థ్యాన్ని సాధించలేదని అభిప్రాయ పడ్డారు.

వాల్ష్ క్రా హోల్డింగ్స్ కంపెనీ అమెరికా, సింగపూర్ నుంచి పని చేస్తుంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సహకారంతో పెట్టుబడిదారులు గ్రేగ్ వాల్ష్, ఫణి క్రా దీన్ని నిర్వహిస్తున్నారు. రాబోయే శతాబ్దానికి సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించేందుకు అవసరమైన పెట్టుబడి అవకాశాలను వృద్ధి చేయాలనేది కంపెనీ సంకల్పం. కొత్త ఆవిష్కరణలు, స్థిరత్వంతో పాటు లాభదాయకమైన సంస్థలకు ఈ కంపెనీ మద్దతు ఇస్తుంది. వీటిలో పెట్టుబడులు పెట్టి కార్యకలాపాల విస్తరణతో పాటు స్థిరమైన భవిష్యత్తు నిర్మించేందుకు సహకరిస్తుంది.

వీ హబ్ తో ఒప్పందం సందర్భంగా గ్రేగ్ వాల్ష్ మాట్లాడుతూ ఈ ఒప్పందంతో మరో అడుగు ముందుకు పడిందని అన్నారు. పెట్టుబడులతో పాటు పట్టణాలతో పాటు గ్రామీణ తెలంగాణలోనూ ప్రభుత్వంతో కలిసి వివిధ కార్యకలాపాలు చేపట్టి నమ్మకమైన భాగస్వామ్యం పంచుకుంటామని ప్రకటించారు.

ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కెరీర్ ప్రారంభించి అంతర్జాతీయ స్థాయికి చేరగలిగానని, మన దేశం, రాష్ట్రం పట్ల కృతజ్ఞతను చాటుకునే అవకాశం దొరికిందని ఫణి అన్నారు. తమ పెట్టుబడులు, తమ సంస్థ భాగస్వామ్యం తప్పకుండా సానుకూల ప్రభావం చూపుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా పారిశ్రామికవేత్తలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫ్లాగ్షిప్ ప్రోగ్రామ్లు రూపొందించడానికి ఈ పెట్టుబడులు ఉపయోగపడుతాయని వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల తెలిపారు.

గద్దర్ కు నివాళి..

కవి, గాయకుడు, సామాజిక ఉద్యమకారుడు, ప్రజా యుద్ధనౌక స్వర్గీయ గద్దర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళులర్పించారు. ఈ మేరకు అమెరికా నుంచి సీఎం రేవంత్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'రాజరికం కత్తి మీద నెత్తురుల గాయమా.. దొరవారి గడులల్లో నలిగిపోయిన న్యాయమా..' అంటూ పాటలతోనే పోరు బాటలు వేసిన నిఖార్సైన తెలంగాణ వాది, పొడుస్తున్న పొద్దులో వినిపించే ప్రజా విముక్తి గీతం గద్దరన్న అని ఒక సందేశంలో ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గద్దర్ పేరిట సాంస్కృతిక-సినీ అవార్డులను నెలకొల్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

జయశంకర్ సార్ కి అంజలి..

తెలంగాణ సాధనే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళి అర్పించారు. 'ఒకరిని యాచించడం కాదు.. ఇక్కడి ప్రజలే శాసించే తెలంగాణ కావాలి' అన్న జయశంకర్ గారి మాటల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, పెద్ద సారు కోరుకున్న విధంగా తెలంగాణలో ప్రజాస్వామిక సంస్కృతిని ప్రజా ప్రభుత్వం తిరిగి నిలబెట్టిందని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వం కొలువైన తర్వాత మొదటి కేబినెట్ సమావేశంలో తొట్టతొలి నిర్ణయంగా జయశంకర్ సార్ స్వస్థలం అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా గుర్తించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు రేవంత్ ..

బంగ్లాదేశ్‌లో దారుణం..హోటల్‌లో 24 మంది సజీవ దహనం

ఢాకా ఆగష్టు 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ చీఫ్ షేఖ్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, దేశం నుంచి పారిపోయిన తరువాత అవామీ లీగ్ నేత ఒకరి యాజమాన్యంలోని స్టార్ హోటల్‌లో ఇండోనేషియన్ జాతీయునితో సహా కనీసం 24 మంది వ్యక్తులను ఒక గుంపు సజీవ దహనం చేసినట్లు స్థానిక జర్నలిస్టులు, ఆసుపత్రి వర్గాలు మంగళవారం వెల్లడించాయి. జషోర్ జిల్లా అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి షాహీన్ చక్లాదర్ యాజమాన్యంలో జిల్లాలో గల జబీర్ ఇంటర్నేషనల్ హోటల్‌కు మూకలు సోమవారంరాత్రి పొద్దు పోయిన తరువాత నిప్పు పెట్టగా 24 మంది సజీవ దహనం అయ్యారు.వారిలో చాలా మంది హోటల్‌లో బస చేస్తున్నవారే. మృతుల్లో ఒక ఇండోనేషియన్ జాతీయుడు కూడా ఉన్నట్లు స్థానిక జర్నలిస్ట్ ఒకరు ఫోన్‌లో ఢాకాలో 'పిటిఐ'కి తెలియజేశారు. తాము 24 మృతదేహాలను లెక్కించినట్లు జషోర్ జనరల్ ఆసుపత్రిలో డాక్టర్లు ధ్రువీకరించారని ఆయన తెలిపారు. కాగా, శిథిలాల కింద మరిన్ని మృతదేహాలు ఉండవచ్చునని ప్రాణాలతో బయటపడిన హోటల్ సిబ్బంది సూచించారు. మీడియా వార్తల ప్రకారం, అవామీ లీగ్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న గుర్తు తెలియని మూకలు హోటల్ కింది అంతస్తుకు నిప్పంటించారు. ఆ జ్వాలలు పై అంతస్తులకు వేగంగా వ్యాపించాయి. దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇటువంటి దౌర్జన్యకర సంఘటనలు చోటు చేసుకున్నట్లు వార్తలు వచ్చా

హైదరాబాద్‌లో ట్రైజిన్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్

-ఆరు నెలల్లో కార్యకలాపాల ప్రారంభం
-వెయ్యి మందికిపైగా ఉద్యోగాలు, శిక్షణ
-వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, ఆగష్టు 6 : ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్ లో తమ అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సెంటర్ నెలకొల్పనుంది. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి

ఏ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని అధికారుల బృందంతో ఆ కంపెనీ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే సెంటర్ పై ఈ సందర్భంగా చర్చలు జరిపారు.

ఈ కంపెనీ డేటా అనలిటిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్‌లకు అవసరమయ్యే ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్ అందిస్తుంది. హైదరాబాద్ లో ట్రైజిన్ కంపెనీ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేండ్లలో 1,000 మందికి పైగా ఉద్యోగులను నియమించుకొని శిక్షణను అందిస్తుంది. ఈ కంపెనీ మొత్తం ఆదాయం 160 మిలియన్ డాలర్లకు పైగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ కంపెనీలో పని చేస్తున్న 2,500 మందిలో వెయ్యి మంది మన దేశంలో ఉండగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో దాదాపు వంద మంది ఉన్నారు. మరో ఆరు నెలల్లోనే తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నట్లు ఈ కంపెనీ ప్రకటించింది.రెండు దశాబ్దాలకు పైగా ఐక్య రాజ్య సమితితో పాటు అనుబంధ విభాగాలకు ఈ కంపెనీ సాంకేతిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. గత ఏడాది నుంచి ట్రైజిన్ కంపెనీ తమ సేవలను అందుకుంటున్న సంస్థల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో పాటు ఫలితాలపై విశ్లేషణలు చేస్తోంది.

అన్ని రంగాలలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది.

బెయిల్ పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న కవిత

న్యూ ఢిల్లీ ఆగష్టు 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: తీహార్ జైలులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితతో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కెటిఆర్, హరీష్‌రావు ములాఖాత్ అయ్యారు.

ఢిల్లీ మద్యం కేసులో ఐదు నెలలుగా ఆమె తీహార్ జైలులో ఉంటున్నారు. ఢిల్లీ మద్యం కేసులో ఇడి, సిబిఐ కేసుల్లో ఆమెను అరెస్టు అయిన విషయం తెలిసిందే. రౌస్ ఎవెన్యూ కోర్టులో దాఖలు చేసిన డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను కవిత వెనక్కి తీసుకున్నారు. ఈ కేసులో పదే పదే బెయిల్ కోసం వాయిదాలు తీసుకోవడంతో రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీంతో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను కవిత విత్ డ్రా చేసుకున్నట్టు సమాచారం. ఈ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆప్ మాజీ మంత్రి మనీష్ సిసోడియాతో సహా పలువురు ప్రముఖులు అరెస్టు అయిన విషయం విధితమే.

ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాత్రమే మాఫీ చేస్తున్నాం

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ ఆగష్టు 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రైతులను రుణాల నుంచి విముక్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మూడు విడతల్లో రైతుల రుణాలు మాఫీ చేస్తున్నామని, గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని, ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా తుమ్మల మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ సరైన పద్ధతిలో చేయకున్నా ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందని చురకలంటించారు.

వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా రుణమాఫీ చేస్తున్నామని, ఎన్ని కష్టాలు ఉన్న రైతులకు రుణాలు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీ విషయంలో ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాత్రమే మాఫీ చేస్తున్నామని వివరణ ఇచ్చారు. పాస్‌బుక్ లేకపోయినా తెల్లకార్డు ద్వారా రుణాలు మాఫీ చేస్తున్నామని తుమ్మల స్పష్టం చేశారు. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాంకేతిక కారణాల వల్ల కొన్ని రుణాలు మాఫీ కాలేదన్నారు.

అక్రెడిటేషన్‌లో ఏబీసీడీ కేటగిరీలేంటీ..

-అక్రెడిటేషన్ విధానంపై హైకోర్టు సీరియస్
-జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు
-రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టేసిన ధర్మాసనం
-షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు
-రెండు నెలల్లో మార్గదర్శకాలు రూపొందించాలి
-పారదర్శకంగా, హేతుబద్ధంగా ఉండాలని ప్రభుత్వానికి సూచన

హైదరాబాద్, ఆగష్టు 6 : (నేటినిజం ప్రతినిధి): చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ మంగళవారం తీర్పు ఇచ్చింది.

చిన్న వార్తా పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం సరికాదని హైకోర్టు పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

విచారణ చేపట్టిన ధర్మాసనం..

ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న హై కోర్టు 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతా వారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు.

రెండు నెల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతివదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని హై కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు.. ఉత్తమ్

-హుజూర్ నగర్ పట్టణంలోని హౌసింగ్ కాలనీని పరిశీలించిన మంత్రి ఉత్తమ్
-హుజూర్‌నగర్ కాలనీలో 2,160 గృహాలు 3 నెలల్లో పంపిణీ
-కేసీఆర్ డబుల్ బెడ్రూం పథకం ఒక అభూత కల్పన

హైదరాబాద్, ఆగష్టు 6 : తెలంగాణలో వచ్చే ఐదేళ్లలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని రామస్వామిగుట్టలోని హౌసింగ్ కాలనీని పరిశీలించిన అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ? గత 10 ఏళ్లుగా హౌసింగ్ రంగాన్ని గత బీఆర్ఎస్ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. 2 బీహెచ్ కే హౌసింగ్ స్కీమ్ చుట్టూ ఒక హైప్ క్రియేట్ చేయబడిందని, వాస్తవానికి అది ఒక అభూత కల్పన అన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఇళ్లులేని ప్రజలను మోసం చేసిందని, వాటిని పంపిణీ చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన బలహీన వర్గాల ఇళ్ల ప్రాజెక్టులను కేసీఆర్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు.

హుజూర్‌నగర్ పట్టణంలో 2,160 యూనిట్లతో ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టును 2013-14లో తాను కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన విషయాన్ని ఉత్తమ్‌కుమార్ రెడ్డి గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును 10 సంవత్సరాలు ఆపేసింది, 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన వెంటనే, నేను ప్రాజెక్టులను పునరుద్ధరించి, పనులను వేగవంతం చేసానని అవి ఇప్పుడు అధునాతన దశలో ఉన్నాయని అన్నారు. వచ్చే మూడు నెలల్లో 2,160 యూనిట్లను నిరాశ్రయులకు అందజేసే అవకాశం ఉంది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యతనిస్తోందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ పథకం కింద ఒక్కో నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ల చొప్పున రూ.22వేల కోట్లతో మొత్తం 4.5 లక్షల ఇళ్లను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ ఇళ్లు 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫింగ్, వంటగది, టాయిలెట్‌తో ఉంటాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణ పథకానికి రూ.7,740 కోట్లు కేటాయించారు. ఇంకా, భూమిని కలిగి ఉన్న అర్హులైన వ్యక్తులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వర్గాలకు చెందిన వ్యక్తులు రూ.6 లక్షలు అందుకుంటారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) వంటి కేంద్ర గృహ నిర్మాణ పథకాల్లో కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్, బీజేపీలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు ప్రచారంపైనే దృష్టి సారిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని విశ్వసిస్తోంది. ఈ కారణంగానే లక్ష్యాల సాధనకు స్పష్టమైన గడువు విధించడంతో పాటు ప్రతి హామీని నెరవేర్చేందుకు తగినన్ని బడ్జెట్ కేటాయింపులు చేశామన్నారు.అనంతరం హుజూర్ నగర్ పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ఐటీఐ కళాశాల ఏటీసీ సెంటర్ వర్క్‌షాప్ శంకుస్థాపన, క్రిస్టియన్ శ్మశాన వాటిక పనుల పరిశీలన, టౌన్‌హాల్, 100 పడకల ప్రభుత్వాసుపత్రి, భవన నిర్మాణ పనులను పరిశీలించారు. స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో టీయూఎఫ్ఐడీసీ పనులకు శంకుస్థాపన చేశారు.

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకుని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు న్యాయ, రాజకీయ పోరాటంలో విశేష సహకారం అందించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు.

వారిది పాదయాత్ర కాదు పశ్చాత్తాప యాత్ర

- బీజేపీ యాత్రపై కర్నాటక మంత్రి సెటైర్లు

న్యూఢిల్లీ, ఆగష్టు 6 :కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అవినీతికి పాల్పడుతున్నదని ఆరోపిస్తూ బీజేపీ-జేడీఎస్ చేపట్టిన ఛలో మైసూర్ పాదయాత్రపై కర్నాటక మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

వారు పాదయాత్ర చేయడం లేదని పశ్చాత్తాప యాత్ర చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పాటిల్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కర్నాటకలో అవినీతిని ప్రారంభించిందే కాషాయ నేతలని దుయ్యబట్టారు.

ఈ విషయంలో తాము ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. బీజేపీ నేతలు తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే పాదయాత్ర పేరిట హంగామా చేస్తున్నారని మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆరోపించారు. అవినీతిలో నిండా మునిగిన కాషాయ నేతలు తాము అధికారం కోల్పోగానే ఇప్పుడు అవినీతి జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని మంత్రి బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు.

ఇక ముడా, వాల్మీకీ కుంభకోణాల్లో కర్నాటక సీఎం హస్తముందని, ఈ అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోయిన సీఎం సిద్ధరామయ్య తక్షణమే పదవికి రాజీనామా చేయాలని పాదయాత్రలో పాల్గొన్న బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ నేతలు చేపట్టిన బెంగళూరు-మైసూర్ పాదయాత్ర వారం రోజుల పాటు కొనసాగనుంది. నాలుగో రోజు పాదయాత్రలో కేంద్ర మంత్రి, జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి, ఆయన కుమారుడు, పార్టీ యువనేత నిఖిల్ కుమారస్వామి, కర్నాటక బీజేపీ చీఫ్ బీవై విజయేంద్ర, ఆర్ అశోక తదితరులు పాల్గొన్నారు.

నేతన్నల కళ్లల్లో ఆనంద హరివిల్లులు చూడలేమా?!

(07 ఆగష్టు 'జాతీయ చేనేత దినం' సందర్భంగా)

మానవ కనీస అవసరాలుగా కూడు, గూడు, గుడ్డ వస్తాయి. అన్నదాత వ్యవసాయం తరువాత అతి పెద్ద పరిశ్రమగా నేతన్న చేనేతకు పేరుంది. ప్రతి వ్యక్తికి పుట్టిన క్షణం నుంచి తుది శ్వాస వరకు వస్త్రధారణ తప్పనిసరి. మనం ధరించే వస్త్రాలే మన మానసిక, ఆర్థిక, సామాజిక స్థాయిని, గౌరవాన్ని కట్టబెడతాయి. పంచె కట్టులో పురుషులు, చీర కట్టులో స్త్రీలు హుందాగా, అందంగా, ఆకర్షణీయంగా, సాంప్రదాయం ఉట్టిపడేలా కనిపించడానికి ఏకైక కారణం మనం ధరించే అద్భుత వస్త్రాలే అని మనందరికీ తెలుసు. చేతులో మాయాజాలం, సప్తవర్ణ సింగిడి చీర నేతలో సృజన, దారం పోగును నాట్యం చేయించగల నైపుణ్యం నేతన్న హస్తానికే ప్రత్యేకం. నాడు విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించిన మహాత్మాగాంధీకి ఊపిరిగా నిలిచిన నూలు వడికే రాట్నంతో ప్రారంభమైన చేనేత వస్త్రాల ప్రచారం నేడు ఆధునిక సాంకేతిక యంత్రాల పోగుల మధ్య నలిగి ప్రాభవాన్ని పోతున్నది. సిరిసిల్ల చేనేత వస్త్రాలు, మంగళగిరి చీరలు, బెనారస్ వస్త్ర వెలుగులు, ధర్మవరం ధగధగలు, కలంకారీ కళాకాంతుల వస్త్ర రంగులు లాంటివి మనల్ని నేటికీ మంత్రముగ్ధుల్ని చేస్తూనే ఉన్నాయి.

స్వదేశీ ఉద్యమానికి ఊపిరిగా చేనేత దినం:

భారతదేశం 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న వేళ భరతజాతి 07 ఆగష్టున 'జాతీయ చేనేత దినోత్సవం' పాటించడం శుభపరిణామంగా చెప్పాలి. మన చేనేతలు ప్రపంచానికే ఆదర్శమని, మన దేశానికి గర్వకారణమని ప్రచారం చేయాల్సిన సందర్భమిది. 2015 ఆగష్టు 07న ప్రారంభమైన జాతీయ చేనేత దినం వేదికగా చేనేత వస్త్రాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, ఆరోగ్య సాధనకు చేనేత వస్త్రాలను వాడాలనే ప్రచారం చేయడం జరుగుతుంది. చేనేత వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలు 31.45 లక్షలు ఉన్నారని, అదనంగా 4.33 మిలియన్ల ఉద్యోగ ఉపాధులను కల్పిస్తున్నదని అంచనా. 07 ఆగష్టు 1905న ప్రారంభమైన 'స్వదేశీ ఉద్యమానికి' గుర్తుగా ప్రతి ఏట 07 ఆగష్టున చేనేత దినం పాటించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షదాయకం.

చేనేత వస్త్రాలకు పట్టం కడదాం:

నేతన్న హస్తకళానైపుణ్యంతో వస్త్రాలపై వెలసే రంగుల సింగిడిలు మన కళ్ళకు విందులను వడ్డిస్తున్నాయి. జాతీయ స్థాయిలో నేషనల్ హాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నేతృత్వంలో పలు వస్త్ర ప్రదర్శనలను నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలకు విస్తృత ప్రచారం చేయడం, చేనేత బట్టల్ని ధరించేలా ప్రజలకు ప్రేరణ కలిగించడం జరుగుతోంది. దేశంలో 1246 చేనేత క్లస్టర్లు ఉండగా, ఆంధ్రలో 98, తెలంగాణలో 34 ఉన్నాయి. ప్రపంచ వస్త్ర ఉత్పత్తుల్లో భారతదేశం 6.9 శాతంగా ఉండగా, చైనా 52.2 శాతం మార్కెట్‌ను కైవసం చేసుకుంటున్నది. ప్రపంచ చేనేత వస్త్ర ఉత్పత్తుల్లో 95 శాతం భారతదేశమే ఉత్పత్తి చేస్తున్నది. మన దేశ సంస్కృతి వారసత్వాలు ఉట్టిపడేలా నేతన్న చూపిస్తున్న హస్తకళానైపుణ్యాలతో చేనేత పరిశ్రమకు ఆదరణ పెరగాలని, నేతన్న కుటుంబం ఆర్థికంగా బలపడాలని మనందరం కోరుకోవాలి. చేనేత పరిశ్రమలో 70 శాతం మహిళలే ఉంటారని, వారిలో ఆత్మవిశ్వాసం పెరిగేలా చేనేత బట్టకు పట్టం కట్టడం అత్యవసరమని గమనించాలి.

ఓకల్ ఫర్ లోకల్ నినాదం:

చేనేత వస్త్రాల్లో ముఖ్యంగా కాటన్, సిల్క్, ఉన్నీ, ఖాదీ, పట్టు వస్త్రాలు వస్తాయి. నేతన్నకు చవకగా నూలు అందుబాటులోకి తేవడం, పరిశ్రమలు నెలకొల్పడానికి ఆర్థిక చేయూతను ఇవ్వడం, వస్త్ర ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యతగా గుర్తించాలి. నేతన్న ఉత్పత్తుల్లో చీరలు, పంచెలు, కాటన్ దుస్తులు, గృహ వస్త్ర ఉత్పత్తులు, బెడ్ షీట్స్, దుప్పట్లు, శాలువాలు, కండువాలు, కార్పెట్లు, డ్రెస్ మెటీరియల్స్, అంగవస్త్రాలు లాంటివి అనేకం వస్తాయి. చేనేత నూలును ఖాదీ వస్త్రంగా, మిల్లులో ఒడికిన నూలును హాండ్లూమ్ ఫాబ్రిక్‌గా ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ నినాదంలో భాగంగా 'ఓకల్ ఫర్ లోకల్' ప్రచారాన్ని క్షేత్ర స్థాయిలో చేసి చూపించాల్సిన సమయం ఆసన్నమైంది. ఒడిసా ఇక్కత్, ఆంధ్రప్రదేశ్ కలంకారి, గుజరాత్ బంధనీ మరియు పటన్ పటోల, యుపీ బ్రెకేడ్స్ ఉత్పత్తులకు అనాదిగా విశేష ఆదరణ కొనసాగుతున్నది. మన దేశంలో బహుళ ఆదరణ పొందిన హాండ్లూమ్‌లలో కాలికో గిల్డ్, రేవా సొసైటీ, వైశాలి యస్, జిగ్మత్ కోచార్, హెర్లూమ్ నాగా, రా మాంగో, అబ్రహామ్ తాకోర్, సరితా హండాలు వస్తాయి.

మన మూలాలను వెతుక్కుంటూ, సదాచారాలను పాటిస్తూ, చేనేత హస్తకళలను ఆదరిస్తూ, అందంతో పాటు హుందాగా కనిపించే చేనేత వస్త్రాలను సగర్వంగా ధరిస్తూ, ఖాదీ త్రివర్ణ పతాకానికి సవినయంగా సలామ్ చేద్దాం. నేతన్న కళ్ళల్లో ఆనంద హరివిల్లులు దర్శిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

జల్ జీవన్ మిషన్ ద్వారా నాణ్యమైన నీటి సరఫరా

న్యూఢిల్లీ, ఆగష్టు 6 :దేశంలోని ప్రతి గ్రామీణ కుటుంబానికి తగిన పరిమాణంలో, నిర్దేశిత నాణ్యతతో, క్రమం తప్పకుండా దీర్ఘకాలిక ప్రాతిపదికన మంచినీటి సరఫరా లక్ష్యంగా రాష్ట్రాల భాగస్వామ్యంతో జల్ జీవన్ మిషన్ (జెజెఎమ్)ను 2019 ఆగస్టు నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. తాగునీరు రాష్ట్ర పరిధిలోని అంశం కావడం వల్ల జల్ జీవన్ మిషన్ సహా నీటి సరఫరా పథకాల ప్రణాళిక, ఆమోదం, అమలు, నిర్వహణ, యాజమాన్య బాధ్యతలు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలపైనే ఉంటుంది. ఈ బాధ్యతల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం సాంకేతిక–ఆర్థిక సహాయం అందిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టు 15న జల్ జీవన్ మిషన్ ప్రకటన చేసే సమయానికి 3.23 కోట్ల (17శాతం) గ్రామీణ గృహాలకు కొళాయి కనెక్షన్లున్నట్లు నివేదించారు. ఇక 31.07.2024 నాటికి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు నివేదించిన ప్రకారం– సుమారు 11.80 కోట్ల అదనపు గ్రామీణ కుటుంబాలకు కొళాయి కనెక్షన్లు ఇచ్చారు. ఆ మేరకు 31.07.2024 నాటికి దేశంలోని 5.83 లక్షల గ్రామాలల్లోగల 19.32 కోట్ల గ్రామీణ గృహాలకుగాను సుమారు 5.80 లక్షల గ్రామాల్లోని 15.03 కోట్లకుపైగా (77.81శాతం) గృహాలకు కొళాయి నీరు సరఫరా అవుతున్నట్లు పేర్కొన్నారు. తదనుగుణంగా 31.07.2024 నాటికి దాదాపు 2.31 లక్షల గ్రామాల్లో 'హర్ ఘర్ జల్' లక్ష్యం చేరుకున్నట్లు ప్రకటించారు.

జల్ జీవన్ మిషన్ కింద ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం– పైపుల ద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యత నిర్ధారణకు 'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్' (బిఐఎస్):10500 ప్రమాణాన్ని కొలబద్దగా పరిగణిస్తారు. జెజెఎమ్ కింద గృహాలకు కొళాయి నీటి సరఫరా పథకాల రూపకల్పన సమయంలో నాణ్యత ప్రభావిత ఆవాసాలకు ప్రాధాన్యమిస్తారు. ఆ మేరకు నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధుల కేటాయింపులో ఆర్సెనిక్, ఫ్లోరైడ్ వంటి రసాయన కలుషితాలతో ప్రభావితమైన ఆవాసాల జనాభాకు 10 శాతం అదనపు ప్రాధాన్యం ఉంటుంది.

గ్రామీణ ప్రాంతాల్లో 'జెజెఎం' కింద తాగునీటి వనరుల్లో కాలుష్యాలను ఆవాసాల వారీగా పర్యవేక్షిస్తారు. జల్ జీవన్ మిషన్ ప్రారంభించిన నాటి నుంచి ఆర్సెనిక్, ఫ్లోరైడ్ ప్రభావిత ఆవాసాల సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చింది. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నివేదన ప్రకారం– 31.07.2024 నాటికి దేశంలో 316 ఆర్సెనిక్, 265 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామీణ ఆవాసాలున్నాయి. ఈ ఆవాసాల్లో సామాజిక జలశుద్ధి ప్లాంట్ల (సిడబ్ల్యూపిపి) ద్వారా వంట, తాగునీటి కోసం నీరు సరఫరా చేస్తున్నారు. దీనికి సంబంధించి 'జెజెఎమ్–ఐఎంఐఎస్'పై రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నివేదికల మేరకు ఆర్సెనిక్, ఫ్లోరైడ్ ప్రభావిత ఆవాసాల సంఖ్య కిందివిధంగా ఉంది:

పథకం నిర్వహణ మార్గదర్శకాల ప్రకారం, వాటర్ క్వాలిటీ మానిటరింగ్ అండ్ సర్వైలెన్స్ (డబ్ల్యూక్యూఎం అండ్ ఎస్) కార్యకలాపాల కోసం జెజెఎమ్ కింద రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు తమకు కేటాయించిన వార్షిక నిధులలో 2 శాతందాకా వాడుకోవచ్చు. ఈ నిధులతో నీటి నాణ్యత పరీక్ష ప్రయోగశాలల ఏర్పాటు, బలోపేతం, పరికరాలు, సామగ్రి, రసాయనాలు, గాజు సామగ్రి, వినియోగ వస్తువులు, నిపుణ మానవ వనరుల నియామకం, క్షేత్రస్థాయి టెస్ట్ కిట్లను (ఎఫ్ టి.కె)లో సామాజిక తనిఖీపై అవగాహన కల్పన, నీటి నాణ్యతపై చైతన్య కార్యక్రమాలు, ప్రయోగశాలలకు అక్రెడిటేషన్/గుర్తింపు తదితరాలు చేపట్టవచ్చు.

నీటి నాణ్యత దిశగా నమూనాల పరీక్ష, తాగునీటి వనరుల నమూనాల సేకరణ, నివేదన, పర్యవేక్షణ, తనిఖీ కోసం రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు, ఆన్ లైన్ జెజెఎమ్ – వాటర్ క్వాలిటీ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (డబ్ల్యూక్యూఎంఐఎస్) పోర్టల్ ను రూపొందించారు. డబ్ల్యూక్యూఎంఐఎస్ ద్వారా నివేదించిన నీటి నాణ్యత పరీక్ష రాష్ట్రాలవారీ వివరాలు పబ్లిక్ డొమైన్ లో లభ్యమవుతాయి.

రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నివేదన ప్రకారం– ఇప్పటిదాకా దేశంలో వివిధ స్థాయిలలో రాష్ట్ర, ప్రాంతీయ, జిల్లా, సబ్ డివిజన్/లేదా బ్లాక్ స్థాయిలో 2,163 తాగునీటి నాణ్యత పరీక్ష ప్రయోగశాలలు ఉన్నాయి. నాణ్యతగల తాగునీటి సరఫరా దిశగా పరీక్షలను ప్రోత్సహించడంలో భాగంగా సామాన్య ప్రజలకు తమ నీటి నమూనాలను నామమాత్రపు రుసుముతో పరీక్షించడానికి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ప్రయోగశాలలను ప్రారంభించాయి.

జెజెఎం డ్యాష్ బోర్డుపై 'సిటిజన్ కార్నర్'ను కూడా రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడబ్ల్యుఎస్ ద్వారా నీటి సరఫరా నాణ్యతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడానికి, విశ్వాసం పెంచడానికి తగినట్లుగా నీటి నాణ్యత పరీక్ష ఫలితాలను పబ్లిక్ డొమైన్ లో ప్రదర్శించడం ఇందులో భాగం.

నీటి నాణ్యతను పర్యవేక్షించేలా సమాజాలకు సాధికారత కల్పించడానికి, గ్రామస్థాయిలో ఫీల్డ్ టెస్టింగ్ కిట్స్ (ఎఫ్ టికె)తో నీటి నాణ్యత పరీక్షల నిర్వహణకు ప్రతి గ్రామంలో 5 మందికి... ముఖ్యంగా మహిళలకు శిక్షణ ఇవ్వాలని, ఆ సమాచారాన్ని డబ్ల్యూక్యూఎంఐఎస్ పోర్టల్ లో నివేదించాలని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఆ మేరకు డబ్ల్యూక్యూఎంఐఎస్ పై రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు నివేదించిన మేరకు– ఇప్పటిదాకా 24.61 లక్షల మందికిపైగా మహిళలకు కిట్లతో నీటిని పరీక్షించడంలో శిక్షణ ఇచ్చారు.

కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి శ్రీ వి.సోమన్న రాజ్యసభలో ఓ ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ వివరాలు తెలిపారు.

చెరువులో శవమై తేలిన మిస్సింగ్ యువకుడు..

అమరావతి, ఆగష్టు 6 :విశాఖ కంచరపాలెంకు చెందిన చంద్రకాంత్ అనే యువకుడు కొద్దిరోజుల క్రితం అదృశ్యమయ్యాడు. దీంతో యువకుడి తండ్రి కోటేశ్వరరావు విశాఖ, అరకు, దుంబ్రిగూడ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులకు బొందుగూడ గ్రామ సమీపంలోని చెరువులో యువకుడు చంద్రకాంత్ అరకు శవమై తేలినట్లు సమాచారం అందింది.

దీంతో సీఐ సీహెచ్ రుద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికిశారు. యువకుడి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. చెరువులో లభ్యమైన మృతదేహం చంద్రకాంత్‌గా యువకుడి తండ్రి కోటేశ్వరరావు గుర్తించారు.

టీటీడీ నిత్యాన్నదానం తరహాలో అన్న క్యాంటీన్ల నిర్వహణ

తిరుపతి, ఆగష్టు 6 :ఏపీలో అన్న క్యాంటీన్ల ప్రారంభానికి సర్వం సిద్ధమవుతోంది. ఆగస్ట్ 15వ తేదీ నుంచి ఏపీలో వంద అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ప్రారంభించనుంది. అన్న క్యాంటీన్ల నిర్వహణపై కలెక్టర్లతో సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీ నిత్యాన్నదానం తరహాలోనే అన్న క్యాంటీన్లను నిర్వహించేలా ప్రణాళికలు రచించాలని చంద్రబాబు సూచించారు.

నిత్యాన్నదానం కోసం టీటీడీ.. భక్తులు ఇచ్చిన విరాళాలతో రూ. వేయి కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తుందని.. ఈ తరహాలోనే దాతల నుంచి విరాళాలు సేకరించి అన్న క్యాంటీన్లను స్వయం సమృద్ధి సాధించి నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రచించాలని చంద్రబాబు సూచించారు.

సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలి.. ఎంపీ ధర్మపురి

నిజామాబాద్, ఆగష్టు 6 : తన జీవితాన్ని బంజారాల అభ్యున్నతికి అంకితం ఇచ్చిన బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు, సంఘ సంస్కర్త సంతు శ్రీశ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని పార్లమెంట్ ఆవరణలో ప్రతిష్టించాలని ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు. మంగళవారం పార్లమెంటులో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ? సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జీ 1739 ఫిబ్రవరి 15న కర్ణాటకలోని దావెంగెరె జిల్లా సుర్గొండన్‌కొప్ప (సుర్–గొండన్–కొప్ప)లో జన్మించారనీ తెలిపారు. అతను బంజారా సమాజానికి సామాజిక సంస్కరణ, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం మార్గదర్శిగా ఉద్భవించాడన్నారు.

ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో తనకున్న అపారమైన జ్ఞానంతో, అతను తన జీవితాన్ని, అపోహలను తొలగించడానికి, గిరిజన వర్గాల్లో మూఢ నమ్మకాలను నిర్మూలించడానికి, వారి జీవన విధానాన్ని మార్చడానికి అంకితం చేశాడనీ తెలిపారు.

తన బృందంతో దేశమంతటా పర్యటిస్తూ, సంత్ సేవాలాల్ మహారాజ్ జీ అటవీ నివాసులు, సంచార తెగలకు సేవ చేస్తూ, వారి సంచార జీవన శైలిని విడిచిపెట్టి, వారి సాంప్రదాయ తాండాల్లో స్థిరపడేలా వారిని ప్రేరేపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

చిన్నారిని ఆదుకుంటాం

అమరావతి, ఆగష్టు 6 : అభంశుభం తెలియని చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడటం అమానవీయం, అమానుషమని అన్నారు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి . సభ్యసమాజం తలదించుకునే ఘటనలో నిందితుడిని కఠినాతి కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. చిన్నారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.. ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ మండలం పల్లెర్లమూడి గ్రామంలో జరిగిన లైంగిక దాడి కేసులో విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలని మంగళవారం మంత్రి పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ, ఇటువంటి దాడులను ప్రతిఒక్కరు ఖండించాలని కోరారు . ఈ ఘటన సమాచారం తెలిసిన వెంటనే దోషిని గుర్తించాలని జిల్లా యంత్రాంగాన్ని, పోలీస్ అధికారులను ఆదేశించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ,హోం మంత్రి అనిత తక్షణమే స్పందించి దోషులను గుర్తించాలని పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారన్నారు. పోలీసులు రంగంలోకి దిగి అనుమానితుడిని గుర్తించి రెంటచింతల సమీపంలో అరెస్ట్ చేశారని మంత్రి వివరించారు

హాస్యబ్రహ్మ శంకర నారాయణ రచించిన పుష్ప విలాసం ఆవిష్కరణ

హైదరాబాద్, ఆగష్టు 5 : కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి అద్భుతంగా పుష్ప విలాపం కావ్యాన్ని పుష్పాల వైభవాన్ని హాస్యబ్రహ్మ శంకర నారాయణ పుష్ప విలాసం గొప్పగా రాశారని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ప్రశంసించారు. రెండర్థాలు ఉండే పన్ తో ఫన్ గన్, పన్ పరాగ్, ఫన్ దేహాలు వంటివి రాసి శంకర నారాయణ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని చెప్పారు. రమ్య ఆధ్వర్యంలోని రాగ రమ్య సాంస్కృతిక సంస్థ రవీంద్ర భారతి ప్రధాన వేదిక మీద ఏర్పాటు చేసిన ముత్యాల జల్లు కురిసె కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి పుష్ప విలాసం గ్రంథాన్ని మామిడి హరికృష్ణ ఆవిష్కరించారు.

సంగీత, నృత్య, సాహిత్యాలను మేళవిస్తూ జరిగిన ఈ కార్యక్రమంలో బాల బాలికలు చక్కటి ప్రదర్శనలు చేశారని, ఇందుకు వారితో పాటు, వారి తల్లి దండ్రులను కూడా అభినందిస్తున్నానని చెప్పారు. సాంస్కృతిక రంగంలో 5సంవత్సరాల నుంచి మంచి సేవ చేస్తున్న రాగ రమ్య సంస్థకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభిస్తుందని హరికృష్ణ అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ రాగరమ్య వ్యవస్థాపకురాలు రమ్యను, పుష్పవిలాసం శతకం రచించిన శంకర నారాయణను, సంగీత, నృత్య ప్రదర్శనలిచ్చిన బాల బాలికలను అభినందించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాల బాలికలు ప్రదర్శనలతో ప్రేక్షకుల మెప్పు సంపాదించారు.

పుష్ప విలాసం గ్రంథాన్ని అంకితం పుచ్చుకున్న పాటల రచయిత, స్వర కర్త రాయారావు విశ్వేశ్వర రావును మామిడి హరికృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

సంగీత, నృత్య గురువులు డాక్టర్ భవాని విజయ్, శిరీషా దేవి,రాణిప్రియ, జానకి, పద్మ భారతి శర్మ, రేవంతి,మహంతి అనిత,అనురాధ, హేమ వన సర్ల, అపర్ణ, వాసంతి శర్మ,గౌతమి, లక్ష్మి ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. ప్రేక్షకులతో రవీంద్ర భారతి మెయిన్ హాలు కిటకిటలాడడం విశేషం.

సాగర్ కాలువకు గండి.. నెట్టెంపాడులో మోటార్లు మొరాయింపు..

–కాలువలలో నీటి విడుదలకు బ్రేక్
–గండి పూడ్చేందుకు యద్ధప్రతిపాదికన చర్యలు
–మోటార్ల రిపేర్ కు బీహెచ్ ఈఎల్ పిలుపు

హైదరాబాద్, ఆగష్టు 6 : రిజర్వాయర్ల నుంచి నీటి విడుదల చేసే క్రమంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి.. సాగర్ ఎడమ కాలువకు గండి పడడంతో నీటి విడుదలను నిలిపివేశారు.. ఇక నెట్టెంపాడు ఎత్తిపోతల మోటార్లు మొరాయించడంతో నీటి పంపింగ్ నిలిపివేశారు..

సాగర్ కాలువకు గండి..

శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ కు భారీగా వరద వస్తుండటంతో అధికారులు సాగర్ గేట్లతో పాటు కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే సాగర్ ఎడమ కాలువలో నీరు భారీగా ప్రవహిస్తుండటంతో వరద కాలువకు గండి పడింది. అనుములు మండలం మారెపల్లి వద్ద భారీ గండి పడడంతో కాలువలోని నీరు పొలాల్లోకి భారీ ఎత్తున చేరుకున్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే ఎడమ కాలువలో నీటి విడుదలను ఆపివేసినట్లు తెలిపారు. అలాగే గండి పడిన ప్రదేశానికి చేరుకుని పూడిక పనులు యుద్ధ ప్రాతివదికన ప్రారంభించారు.

నెట్టెంపాడులో మోటార్లు మొరాయింపు..

సాగునీటి ఎత్తిపోతల పథకం నెట్టెంపాడు ప్రాజెక్ట్ కింద ఉన్న జూరాల నుంచి నీటిని ఎత్తిపోసే ఫేజ్–1 పంపులు సాంకేతిక సమస్యతో రాత్రి నుంచి ఆగిపోయాయి. పంపులకు అందించే ముఖ్యమైన సర్క్యూట్‌లో స్టాటికల్ ఫ్రీక్వెన్సీ కంపోనెంట్ (ఎస్ఎఫ్‌సీ) సమస్య కారణంగా నీటిని ఎత్తిపోసే పంపులు ఆగిపోయాయని అధికారులు చెప్పారు. అయితే, సాంకేతిక సమస్యను నెట్టెంపాడు ప్రాజెక్ట్ కింద ఉన్న పంపులను బీహెచ్ఈఎల్ కంపెనీ మాత్రమే సరిదిద్దేందుకు అవకాశం ఉంది. కాగా, ఆ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ కింద రూ.1.13 కోట్లు బాకీ పడింది. దీనిపై ఇరిగేషన్ అధికారులు బీహెచ్ఈఎల్ కంపెనీతో మాట్లాడారు. త్వరలోనే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో మోటార్లు రిపేర్ చేసేందుకు త్వరలో వస్తామని బీహెచ్ఈఎల్ అధికారులు చెప్పారు.

ఆహ్వానం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ
సౌజన్యంతో
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
అజో-విభో-కందాళం ఫౌండేషన్
సంయుక్త నిర్వహణలో



ఆచార్య ఏల్చూరి మురళీధరరావు
రచించిన
వాఙ్మయ చరిత్రలో కొన్ని వ్యాస ఘట్టాలు మరియు విశేషాంశాలు
పుస్తక పరిచయ సభ

9-8-2024 శుక్రవారం, సా॥ 6 గం॥లకు
రవీంద్రభారతి సమావేశ మందిరం
(మొదటి అంతస్తు), హైదరాబాద్.

సభాధ్యక్షులు : కవిరాజహంస ఆచార్య అనుమాండ్ల భూమయ్య
పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం

విశిష్ట అతిథులు: శ్రీ జె.యస్.మూర్తి (విహారి)
సుప్రసిద్ధ పద్యకవి, కథకులు, సాహిత్య విమర్శకులు
డా॥ పరకాల ప్రభాకర్
సుప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త, ప్రముఖ రచయిత
శ్రీ జి. గిరిజామనోహరబాబు, సుప్రసిద్ధ సాహితీవేత్త
శ్రీ పరిమి శ్రీరామనాథ్
యువకవి, సంస్కృతాంధ్ర సాహిత్య విమమర్శకులు

గ్రంథకర్త : డా॥ ఏల్చూరి మురళీధరరావు, కవి, సాహిత్య విమర్శకులు

గ్రంథ ప్రకాశకులు : ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ
అజో-విభో-కందాళం ఫౌండేషన్

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (ర)
అధ్యక్షులు

మద్దాళి రఘురామ్
కార్యదర్శి

పైపులైన్ల ద్వారా కొళాయి నీటి సరఫరా

న్యూఢిల్లీ, ఆగష్టు 6 :వివిధ రాష్ట్రాల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ (జెజెఎం) కింద గ్రామీణ ప్రాంతాల్లో 'ఇంటింటికీ కొళాయి నీరు' (హర్ ఘర్ నల్ జల్) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. కాగా, 2019 ఆగస్టులో ఈ పథకం ప్రారంభమయ్యే నాటికి దేశంలో 3.23 కోట్ల (16.8శాతం) గ్రామీణ గృహాలకు మాత్రమే కొళాయి నీరు అందేది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల గణాంకాల ప్రకారం- 01.08.2024 నాటికి అదనంగా సుమారు 11.80 కోట్ల ఇళ్లకు ఈ సదుపాయం కలిగింది. ఆ మేరకు 01.08.2024 నాటికి మొత్తం 19.32 కోట్ల గ్రామీణ గృహాలకుగానూ 15.03 కోట్లకుపైగా (77.83 శాతం) ఇళ్లకు కొళాయి కనెక్షన్లు ఇచ్చారు.

ప్రస్తుతం 11 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 'ఇంటింటికీ కొళాయి నీరు' (హర్ ఘర్ నల్ జల్) కార్యక్రమం 100 శాతం పూర్తయినట్లు ధ్రువీకరణ పొందాయి. మిగిలిన రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు మిషన్ లక్ష్యాల సాధనకు చేరువలో ఉన్నాయి.

నీటి ఎద్దడి, కరవు పీడిత, ఎడారి ప్రాంతాల్లో సరిపడా తాగునీటి వనరులు లేకపోవడం, భూగర్భ జలాల్లో భౌగోళిక కలుషితాలు చేరడం, అనమాన భూభాగం, చెల్లాచెదురుగాగల గ్రామీణ ఆవాసాలు, కొన్ని రాష్ట్రాల్లో వాటా నిధుల విడుదలలో జాప్యం, పనులు చేపట్టే సంస్థలు/గ్రామ పంచాయతీలకు నీటి సరఫరా పథకాలపై తగిన ప్రణాళిక/నిర్వహణ/యాజమాన్య సామర్థ్యం లోపించడం, ముడి నరుకుల ధరలు పెరగడం, చట్టపరమైన/ఇతరత్రా అనుమతులు పొందడంలో జాప్యం వంటి అనేక సమస్యలు ఈ పథకానికి అవరోధాలుగా మారాయి.

ఈ సవాళ్లన్నిటి సమగ్ర పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. తదనుగుణంగా మూలధన పెట్టుబడి ప్రాజెక్టులకు ఆర్థిక మంత్రిత్వశాఖ ద్వారా 50 ఏళ్ల వ్యవధితో వడ్డీ రహిత రుణం రూపంలో రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం అందిస్తోంది. చట్టపరమైన/ఇతరత్రా అనుమతుల దిశగా కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాలు, సంస్థలతో సమన్వయం కోసం ప్రతి రాష్ట్రంలో ఒక నోడల్ అధికారి నియామకం, రాష్ట్ర/జిల్లా స్థాయి కార్యక్రమ నిర్వహణ యూనిట్ల (ఎస్‌పిఎంయు/డిపిఎంయు) ఏర్పాటు, సాంకేతిక నిపుణుల కొరత పరిష్కారానికి స్థానిక నిపుణుల లభ్యత, కార్యక్రమ నిర్వహణకు మానవ వనరుల అధికారి నియామకం దిశగా 'నల్ జల్ మిత్ర' కార్యక్రమం అమలు వంటి చర్యలు తీసుకుంది.

గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్‌జిఎన్), ఇంటిగ్రేటెడ్ వాటర్‌షెడ్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ (ఐడబ్ల్యుఎంపి), ఆర్ఎల్‌బీలు, పీఆర్‌ఐలకు 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు సహా రాష్ట్ర పథకాలు, 'సిఎస్ఆర్' నిధులు వంటివాటిని సమన్వయం చేసుకుంటూ బోరుబావుల పునరుద్ధరణ కోసం ప్రత్యేక నిర్మాణాలు, వర్షజల పునఃపూరకం, ఇప్పటికేగల జలవనరుల పునరుద్ధరణ, గృహ వినియోగ నీటి పునర్వినియోగం తదితర చర్యలు చేపట్టి జల వనరుల మూలాల పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు సూచించింది.

ప్రజల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో జల సంరక్షణను ప్రోత్సహించడం లక్ష్యంగా జల్ శక్తి అభియాన్: వర్షాన్ని ఒడిసిపట్టండి (క్యాచ్ ది రెయిన్-జేఎస్ఏ:సీటీఆర్) కార్యక్రమాన్ని 2019లో దేశంలోని 256 నీటి ఎద్దడి జిల్లాల్లో జలశక్తి మంత్రిత్వశాఖ ప్రారంభించింది. ముఖ్యంగా తాగునీటి లభ్యతలో సుస్థిర నీటి నిర్వహణ ప్రాధాన్యాన్ని గురిస్తూ 'తాగునీటి కోసం జల వనరుల మూలాల సుస్థిరత' ఇతివృత్తంగా 'జెఎన్ఒ-సిటీఆర్'ను 2023లో అమలులోకి తెచ్చింది. అలాగే జల సంరక్షణలో మహిళల కీలక పాత్రను నొక్కిచెబుతూ 2024లో 'నారీశక్తి నుంచి జలశక్తిదాకా' ఇతివృత్తంతో 09.03.2024 నుంచి 30.11.2024 వరకు 'జెఎస్ఎ'ను అమలు చేస్తుంది.

'జెజెఎం' మార్గదర్శకాల ప్రకారం- ఒక గ్రామంలో అన్ని ఇళ్లకూ కొళాయి నీటి కనెక్షన్లు ఇవ్వడం పూర్తయ్యాక ఈ పథకం బాధ్యతలు నిర్వర్తించిన ప్రభుత్వ విభాగం ఆ గ్రామంలో పనులు పూర్తయినట్లు పంచాయతీకి ధ్రువీకరణ ఇస్తుంది. తద్వారా ఆ గ్రామాన్ని 'జెజెఎం-ఐఎంఐఎస్' ఇంటింటికీ కొళాయి నీటి సరఫరా అవుతున్న గ్రామంగా (హర్ ఘర్ నల్ జల్) గుర్తిస్తుంది. దీనికి అనుగుణంగా ఆయా గ్రామాలు తమ గ్రామసభ సమావేశంలో పని పూర్తి నివేదికను చదివి వినిపించి, ఇంటింటికీ కొళాయి నీరు సరఫరా అవుతున్న గ్రామంగా స్వీయ ధ్రువీకరణను పంచాయతీలు అధికారికంగా తీర్మానిస్తాయి. ఈ పథకాన్ని అమలుచేసిన ప్రభుత్వ విభాగం ధ్రువీకరణ పత్రం, గ్రామసభ ఆమోదిత తీర్మానం, గ్రామసభ నిర్వహణ.. అన్నిటికీ సంబంధించిన ఒక చిన్న వీడియోను 'జెజెఎం' డ్యాష్‌బోర్డులో ఉంచుతారు. తర్వాత ఆ గ్రామాన్ని 'జెజెఎం-ఐఎంఐఎస్'లో ధ్రువీకరిస్తారు.

దేశవ్యాప్తంగా 01.08.2024 నాటికి సుమారు 2.31 లక్షల గ్రామాలు ఇంటింటికీ కొళాయి నీరు సరఫరా అవుతున్నవిగా నమోదయ్యాయి. వీటిలో సుమారు 1.28 లక్షల గ్రామాలు సంబంధిత గ్రామసభ ద్వారా స్వీయ ధ్రువీకరణ తీర్మానం ఆమోదించాయి.

పాతబస్తీని అభివృద్ధి చేయండి.. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, ఆగష్టు 6 :మాదాపూర్, హైటెక్ సిటీ కాదు.. పాత బస్తీని అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ, బౌద్ధ నగర్ డివిజన్, పార్సిగుట్టలో సొంత నిధులతో (ఎంపీ లాడ్స్) తో నిర్మించిన రెండంతస్తుల కమ్యూనిటీ హాల్ ను కిషన్ రెడ్డి ప్రారంభించారు.

ఈనందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో కలిసికట్టుగా మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బస్తీల్లో రోడ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, వంటి అనేక మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు.

స్థానికంగా రెవెన్యూ వస్తున్నప్పటికీ.. కేటాయింపుల్లో పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపి హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధుల కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆగస్టు 15 తర్వాత హైదరాబాద్ మహానగర అభివృద్ధి కార్యక్రమాలపై దిశ మానిటరింగ్ కమిటీ హైలెవల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ఎడ్యుకేషన్, మైనారిటీ వ్యవహారాలు, రైల్వేలు వంటి అంశాలపై చర్చించి, సత్తనడకన నడుస్తున్న పనులు వేగవంతం చేసేలా దిశ నిర్దేశం చేస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు.

యువ కళాకారులకు ఉపకార వేతనాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 6 :యువ కళాకారులకు సహకారం అందించేందుకు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ 'వివిధ సాంస్కృతిక రంగాల్లోని యువ కళాకారులకు ఉపకార వేతనాల పథకం(స్కాలర్‌షిప్స్ టు యంగ్ ఆర్టిస్ట్స్ ఇన్ డిఫెరెంట్ కల్చరల్ ఫీల్డ్స్)(ఎస్‌వైఏ)' పేరుతో ఆర్థిక చేయుతను అందించే పథకాన్ని అమలు చేస్తోంది. సాంస్కృతిక నృత్యరూపకాలు, దేశీయ కళాకృతులు, ఇతర సంప్రదాయ కళారూపాలలో ప్రావీణ్యం పొందేందుకు ఆయా రంగాల్లో మరింత అధునాతన శిక్షణ పొందడానికి సహకరించేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద గరిష్టంగా 400 మంది విద్యార్థులకు నెలకు రూ.5,000 చొప్పున రెండేళ్ల కాలానికి గానూ ఆరు నెలలకు ఒక వాయిదా చొప్పున నాలుగు వాయిదాల్లో చెల్లిస్తోంది. 18 నుంచి 25 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, ఎవరైనా గురువు లేదా సంస్థలో కనీసం 5 ఏళ్ల పాటు శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఇందుకోసం ఎంపిక చేస్తుంది. మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసే నిపుణుల కమిటీ ముందు వ్యక్తిత్వ పరీక్షలో కనబర్చిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో 'వివిధ సాంస్కృతిక రంగాల్లోని యువ కళాకారులకు ఉపకార వేతనాల పథకం' కింద ఎంపికైన లబ్ధిదారుల మొత్తం సంఖ్యకు సంబంధించి రాష్ట్రాలవారీగా వివరాలు అనుబంధం-1లో ఉన్నాయి.

దీంతో పాటు వివిధ సాంస్కృతిక రంగాల్లోని యువ కళాకారులకు ఉపకార వేతనాలు అందించేందుకు 'కళలు, సాంస్కృతిక ప్రోత్సాహం కోసం ఉపకార వేతనాలు, ఫెలోషిప్ అందించే పథకం(స్కీమ్ ఫర్ స్కాలర్‌షిప్ అండ్ ఫెలోషిప్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఆర్ట్ అండ్ కల్చర్)' పేరుతో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మరో కేంద్ర పథకాన్ని సైతం అమలు చేస్తోంది. 'కళలు, సంస్కృతి ప్రోత్సాహం కోసం ఉపకార వేతనాలు, ఫెలోషిప్ అందించే పథకం' అమలుకు కేటాయించిన నిధులను రాష్ట్రాలవారీగా మంజూరు చేయడం ఉండదు. ఈ పథకానికి గత ఐదేళ్లలో మంజూరైన నిధుల వివరాలు కింద ఉన్నాయి:-

వన సంరక్షణతోనే మన సంరక్షణ : మంత్రి సీతక్క

వరంగల్, ఆగష్టు 6 :పారిశుధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినట్లు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురం జడ్పీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్.ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయులతో కలసి మంత్రి సీతక్క మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వన సంరక్షణతోనే మానవత్వం రక్షణ ఉంటుందని, పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరు మొక్కలను నాటి అడవులను కాపాడుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం కార్యక్రమంతో పాటు గ్రామాలలో చెట్లను పెంచి పచ్చగా ఉంచుకోవాలని, అడవులతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై వ్యాస రచన, ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, సరిఫికేట్స్, మెమోంటోలు మంత్రి సీతక్క అందచేశారు.

మంగపేట మండలంలోని 18 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి , షాది ముభారక్ చెక్కులను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం రాజుపేటలో 16 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ఆరోగ్య సబ్ సెంటర్ భవనంను మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటల విద్యుత్ సరఫరాకు భరోసాయే లక్ష్యం

న్యూఢిల్లీ, ఆగష్టు 6 :విద్యుత్ (వినియోగదారుల హక్కులు) నిబంధనలు-2020లోని నిబంధన (10) కింద విద్యుత్ పంపిణీ లైసెన్సు పొందిన సంస్థ ప్రజలందరికీ (24 గంటలూ) నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి. అయితే, వ్యవసాయం వంటి కొన్ని కేటగిరీల వినియోగదారులకు తక్కువ సరఫరా సమయాన్ని కమిషన్ నిర్దేశించవచ్చు. దేశవ్యాప్తంగా రాష్ట్రాలు/పట్టణాలు, గ్రామాలతో నిమిత్తం లేకుండా అన్ని ప్రాంతాలకూ ఈ నిబంధనలు వర్తిస్తాయి.

దేశంలో అన్ని నివాస గృహాలకూ నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యం దిశగా రాష్ట్రాలకు మద్దతునిస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టింది. ఈ మేరకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన (డిడియుజిజెవై), ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ (ఐపిడిఎస్), ప్రధానమంత్రి సహజ్ బిజిలీ హర్ ఘర్ యోజన (సౌభాగ్య) వంటి పథకాలను ప్రారంభించింది. ఇందులో భాగంగా జార్ఖండ్ రాష్ట్రంలో పంపిణీ వ్యవస్థ బలోపేతానికి రూ.11,391 కోట్ల విలువైన ప్రాజెక్టులను కేటాయించింది. వీటికింద కొత్త సబ్-స్టేషన్ల నిర్మాణం/ఉన్నతీకరణ, కొత్త హెచ్‌టి/ఎల్‌టి లైన్ల ఏర్పాటు/ఉన్నతీకరణ, 'ఏబిసి', భూగర్భ కేబుళ్ల ఏర్పాటు వంటి పనులు చేపడతారు. ఈ నేపథ్యంలో 'డిడియుజిజెవై' కింద 2,583, 'సౌభాగ్య' కింద 17,30,708 వంతున గ్రామీణ విద్యుదీకరణ పూర్తయింది.

మరోవైపు 'పునర్వీకృత పంపిణీ రంగ పథకాన్ని' (ఆర్‌డిఎస్ఎస్) కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. సుస్థిర ఆర్థిక-సమర్థ నిర్వహణాత్మక పంపిణీ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు విశ్వసనీయ-నాణ్యమైన విద్యుత్ సరఫరాను మెరుగుపరిచడం ఈ పథకం లక్ష్యం. దీని అమలుకు 2021-22 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరందాకా ఐదేళ్లకుగాను రూ.3,03,758 కోట్ల అంచనా వ్యయంతో రూ.97,631 కోట్ల మేర వార్షిక బడ్జెట్ కేటాయించింది. ఈ నిధుల నుంచి జార్ఖండ్ రాష్ట్రానికి పంపిణీరంగ మౌలిక సదుపాయాల పనులు, స్మార్ట్ మీటర్ల అమరిక కోసం రూ.4,181 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరయ్యాయి. అంతేగాక 'పిఎం-జన్మన్' (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) కింద గుర్తించిన అన్ని 'పివిటిజి' గృహాలకూ 'ఆర్‌డిఎస్ఎస్' మార్గదర్శకాల మేరకు 'ఆన్-గ్రిడ్ విద్యుత్ కనెక్షన్'తో విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. తదనుగుణంగా రాష్ట్రంలో ఇప్పటిదాకా 9,134 'పివిటిజి' గృహాల విద్యుదీకరణకు రూ.53.39 కోట్ల పనులు మంజూరయ్యాయి.

అంతేకాకుండా గడచిన ఐదేళ్లలో తూర్పు భారత ప్రాంతంలో 6,220 మెగావాట్ల సామర్థ్యంతో (జార్ఖండ్ వాటాసహా) ప్రారంభించిన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సంబంధించి ఆ రాష్ట్రానికి 613 మెగావాట్లు కేటాయించారు. అలాగే రాష్ట్రంలోని వట్రాటులో 800 మెగావాట్ల సామర్థ్యంగల 3 యూనిట్లు, ఉత్తర కరణ్‌పురాలో 660 మెగావాట్ల యూనిట్ సహా బీహార్‌లోని 'బాఢ్'లో మరో 660 మెగావాట్ల యూనిట్ నిర్మాణంలో ఉన్నాయి. వీటన్నటిలోనూ జార్ఖండ్ రాష్ట్రానికి 2,272 మెగావాట్ల వాటా లభిస్తుంది.

తెలంగాణ కోసం జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు.. జయశంకర్ సార్: మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగష్టు 6 :తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యంలో ఆయన పాత్ర మరువలేనిదని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బన్సీలాల్‌పేట డివిజన్ బోయగూడలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వినిపించారని గుర్తుచేశారు. తెలంగాణ సాధనకోసం చివరిదాకా పోరాటంచేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్.. రాష్ట్ర ఏర్పాటును చూడకుండానే కన్నుమూయడం బాధాకరని చెప్పారు.

ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం.. తల తెగిపడి వ్యక్తి దుర్మరణం

హైదరాబాద్, ఆగష్టు 6 : శంషాబాద్ ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం రోడ్డుపై నడుకుంటూ వెళుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది.

దీంతో అతడు కారు అద్దంలో ఇరుక్కుపోయాడు. అయితే కారును ఆపకుండా అలాగే కొంత దూరం లాక్కొనిపోవడంతో.. అతని తల తెగి వెనుక సీట్లో పడింది.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. మృతుడిని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఉట్పల్లికి చెందిన తోట్ల అంజయ్యగా గుర్తించారు. కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మళ్లీ ఆసుపత్రిలో చేరిన ఎల్‌కే అద్వానీ.. నిలకడగానే ఆరోగ్యం : అపోలో వైద్యులు

న్యూఢిల్లీ, ఆగష్టు 6 : బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ మళ్లీ అస్వస్థతకు గురయ్యారు.

దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ని ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. న్యూరాలజీ విభాగం వైద్యులు ఆయనను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపాయి.

'బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ ఈరోజు ఉదయం ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలోని న్యూరాలజీ విభాగంలో చేరారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్యం స్థిరంగా ఉంది. ఆయన్ని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నారు' అని అపోలో హాస్పిటల్ వైద్యులు తెలిపారు. ప్రస్తుతం అద్వానీ వయసు 96 ఏళ్లు. వయో సంబంధిత అనారోగ్య సమస్యలతోనే ఆయనను దవాఖానలో చేర్చినట్టు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి.

లయాదాద్రి, వేములవాడలలో భారీగా బదిలీలు..

-15 ఏళ్ల తర్వాత సిబ్బందికి స్థాన చలనం ..

-54 మంది ఉద్యోగులకు ట్రాన్స్ ఫర్స్

యాదాద్రి/వేములవాడ, ఆగష్టు 6 : తెలంగాణ దేవదాయ ధర్మదాయ శాఖ ఆలయాలలోని ఉద్యోగుల బదిలీలకు శ్రీకారం చుట్టింది.. గత 15 ఏళ్లుగా ట్రాన్స్ ఫర్స్ లేకుండా పనిచేస్తున్న సిబ్బందికి షాక్ ఇచ్చింది.. ప్రముఖ దేవాలయాలు యాదాద్రి, వేములవాడలో విధులు నిర్వహిస్తున్న 54మంది సిబ్బందిపై బదిలీ వేటు వేసింది.. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ హనుమంతరావు జారీ చేశారు.

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఉద్యోగుల బదిలీలు జరిగాయి. ఆలయంలో 26మంది ఉద్యోగులు రాష్ట్రంలోని ఇతర ఆలయాలకు బదిలీ అయ్యారు.

బదిలీ అయిన వారిలో ఇద్దరు ఏఈవోలు, ఆరుగురు సూపరింటెండెంట్లు, ఏడుగురు సీనియర్ అసిస్టెంట్లు, తొమ్మిది మంది జూనియర్ అసిస్టెంట్లు, ఒక సివిల్ ఇంజినీర్ డీఈ, ఒక ఎలక్ట్రికల్ ఏఈ ఉన్నారు.

చివరి సారిగా 2009లో బదిలీలు..

యాదాద్రి ఆలయంలో చివరిసారిగా 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బదిలీలు జరిగాయి. అప్పటి నుంచి యాదాద్రి ఆలయంలో ఇప్పటి వరకు బదిలీలు జరగలేదు. చాలా మంది అధికారులకు, పలు విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు పదోన్నతులు లభించి యాదగిరిగుట్టలోనే ఉద్యోగాలు చేస్తున్నారు. దాదాపుగా 15 ఏళ్ల తర్వాత, తెలంగాణ ఏర్పడ్డాక తొలిసారిగా బదిలీలు జరిగాయి.

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మొట్టమొదటిసారిగా భారీ సంఖ్యలో ఉద్యోగుల బదిలీలు జరిగాయి.

ఆలయంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఇద్దరు ఏఈవోలతో పాటు ఏడుగురు పర్యవేక్షకులు, 8 మంది సీనియర్ అసిస్టెంట్లు, 10 మంది జూనియర్ అసిస్టెంట్లు, ఒక డిప్యూటీ ఈ.ఈ తో మొత్తం 28 మంది ఉద్యోగులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడి ఉద్యోగులు ఎంచుకున్న ప్రాధాన్యతల మేరకు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలలైన యాదగిరిగుట్ట, బాసర, భద్రాచలం, కొమురవెల్లి, కొండగట్టు పుణ్యక్షేత్రాలకు ఉద్యోగుల బదిలీలు జరిగినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా బదిలీ అయిన ఉద్యోగులు మూడు రోజుల్లో సంబంధిత ఆలయాల్లో బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రాందాస్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన తాహసిల్దార్

ఖమ్మం, ఆగష్టు 6 :(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండల తాసిల్దారుగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించిన కొనిజర్ల తాసిల్దార్ మహమ్మద్ తఫుజుల్ హుస్సేన్, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసి మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, నాయకులు తదితరులున్నారు.

కొనసాగుతున్న వరద.. 22 గేట్లు ఎత్తివేత

హైదరాబాద్, ఆగష్టు 6 :నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నది. దీంతో అధికారులు 22 గేట్లను 5ఫీట్ల మేరకు ఎత్తి అధికారులు నీటిని పులిచింతలకు, దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్‌కు 3,00,995 క్యూసెక్కుల వరద వస్తున్నది. అతే మొత్తం కిందికి వెళ్తున్నది. క్రస్ట్ గేట్ల ద్వారా 2,55,296 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7601 క్యూసెక్కులు, కుడి కాలువకు 7878, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,420 క్యూసెక్కులు, ఏఎంఆర్ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ఇక ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులుకాగా, ప్రస్తుత నీటి మట్టం 585.30 అడుగుల వద్ద నీరు ఉన్నది. జలాశయంలో గరిష్ట నీటినిల్వ 312.50 టీఎంసీలు. ఇప్పుడు 298.30 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. సాగర్ నుంచి భారీగా వరద దిగువకు వెళుతుండటంతో సూర్యాపేట జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టు క్రమంగా నిండుతున్నది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా, ఇప్పుడు 142.71 అడుగులుగా ఉన్నది. 45. 77 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికిగాను 10.65 టీఎంసీలు ఉన్నాయి. ప్రాజెక్టుకు 74,443 క్యూసెక్కుల వరద వస్తుండగా, 25,676 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ఇదెక్కడి ఇందిరమ్మ రాజ్యం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, ఆగష్టు 6 : షాద్‌నగర్‌లో దళిత మహిళతో పోలీసులు వ్యవహరించిన తీరుపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. దళిత మహిళలో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత నీచమైందని ధ్వజమెత్తారు. నేరం ఒప్పుకోవాలంటూ మహిళ అని చూడకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా ఇదెక్కడి ఇందిరమ్మ రాజ్యం.. అంటూ ప్రశ్నించారు. క్రమశిక్షణ నేర్పించే పోలీసులు క్రమశిక్షణ తప్పుతుంటే రేవంత్‌రెడ్డి సర్కారు చోద్యం చూస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత మహిళపై ఇంత చూపా ? అంటూ నిలదీశారు. దళితులు మనుషులు కాదా.. అని ప్రశ్నించారు. సమాజం తలదించుకునే సంఘటన ఇదని.. ఈ కాంగ్రెస్ పాలనలో రక్షించాల్సిన పోలీసులతోనే రక్షణ లేని పరిస్థితి ఎదురైందని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధిత మహిళలకు న్యాయం చేయాలన్నారు. దళిత, మహిళా వ్యతిరేక కాంగ్రెస్ సర్కారును తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదన్నారు. అసెంబ్లీ సాక్షిగా స్వయంగా ముఖ్యమంత్రి, మంత్రులు ఆడబిడ్డలను అవమానించారని.. తామేమీ వారికి తీసిపోమని షాద్‌నగర్‌లో దళిత మహిళపై పోలీసులు దాడికి పాల్పడ్డారన్నారు. దొంగతనం ఒప్పుకోవాలంటూ థర్డ్ ప్రయోగిస్తారా అంటూ నిలదీశారు. అప్పనంగా వచ్చే డబ్బుల కోసం ఆశపడుతున్నారని.. దీనికి ఉదాహరణ షాద్‌నగర్ ఘటన అన్నారు. రికవరీ సొమ్ము కోసం ఆశపడి ఫిర్యాదుదారుడితో కుమ్మక్కై ఓ దళిత మహిళ అని చూడకుండా చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఈ ఘటన బయటికి జాగ్రత్తపడ్డారన్నారు. ఆడబిడ్డల ఉసురు ప్రభుత్వానికి ఏమాత్రం మంచిది కాదని.. గౌరవించకపోయినా ఫర్వాలేదు కానీ దౌర్జన్యాలు చ

ఏఓబీ నుంచి హైదరాబాద్‌కు గంజాయి.. పట్టుకున్న ఎస్‌టీఎఫ్..!

హైదరాబాద్, ఆగష్టు 6 : (నేటినిజం ప్రతినిధి): ఆంధ్రా, ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్న ఓ తరలిస్తున్న ఓ వ్యక్తి ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ పట్టుకున్నది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఎల్‌బీనగర్‌కు చెందిన తిప్పర్తి ముకేశ్ అనే యువకుడు తన కారులో ఏఓబీ నుంచి 57 కిలో గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తూ ఎస్‌టీఎఫ్‌కు చిక్కాడు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి ఆధ్వర్యంలో పని చేస్తున్న ఎస్‌టీఎఫ్ బృందం డీఎస్పీ తిరుపతి యాదవ్ ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నది. హైదరాబాద్‌కు చెందిన యువకుడు ఏఓబీ నుంచి గంజాయిని హైదారాబాద్‌కు తీసుకు వస్తున్నాడనే సమాచారం మేరకు.. డీఎస్పీ తిరుపతి యాదవ్ ఎస్‌టీఎఫ్ బృందం కారులో వెళ్లి మంగళవారం తెల్లవారు జామున భద్రాచలం టౌన్ చెక్‌పోస్ట్ సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టింది.

ఈ క్రమంలో గంజాయిని తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నది. కారులో ఉన్న గంజాయిని తూకం వేయగా 57కిలోల వరకు ఉన్నట్లు తేలింది. ఈ గంజాయి విలువ రూ.50లక్షల మేర ఉంటుందని డీఎస్పీ తెలిపారు. గంజాయి పట్టుకున్న బృందంలో ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రమేశ్, ఎస్ఐతోపాటు సిబ్బంది ఉన్నారు. పట్టుకున్న గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమ్ ఉన్నీసాకు అప్పగించారు. గంజాయిని పట్టుకున్న డీఎస్పీతోపాటు సిబ్బంది ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

బీజేపీ, జేడీయూ నేతల నిర్వాకం బయటపెట్టాం -డీకే శివకుమార్

న్యూఢిల్లీ, ఆగష్టు 6 :కాంగ్రెస్ జన్ ఆందోళన యాత్రలో బీజేపీ, జేడీయూ నేతలే లక్ష్యంగా కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విమర్శలు గుప్పించారు. హెచ్‌డీ కుమారస్వామి, బీఎస్ యడియూరప్ప సహా విపక్ష నేతలు గతంలో చేసిన ప్రకటనల వీడియోను ప్రదర్శించారు. తాము రాజకీయ కోణంలోనే ఇలా చేస్తున్నామని కాషాయ నేతలు అనుకోవచ్చని కానీ అది వాస్తవం కాదన్నారు. వారు ఏం మాట్లాడారనేదే తాము చూపామని చెప్పారు. ప్రధాని మోదీ కేవలం అయిదు నిమిషాల్లోనే మేకేదాటు ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చేలా చూస్తానని కుమారస్వామి చెప్పిన విషయాన్ని డీకే శివకుమార్ గుర్తుచేశారు.

కుమారస్వామి గురించి యడియూరప్ప ఏం మాట్లాడారు, బీజేపీ, ప్రధానమంత్రిని ఉద్దేశించి కుమారస్వామి ఏం మాట్లాడారనేది తాను చూపాలని అనుకున్నానని చెప్పారు. కాగా, కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అవినీతికి పాల్పడుతున్నదని ఆరోపిస్తూ బీజేపీ-జేడీఎస్ చేపట్టిన ఛలో మైసూర్ పాదయాత్రపై కర్నాటక మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారు పాదయాత్ర చేయడం లేదని పశ్చాత్తాప యాత్ర చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

పాటిల్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కర్నాటకలో అవినీతిని ప్రారంభించిందే కాషాయ నేతలని దుయ్యబట్టారు. ఈ విషయంలో తాము ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. బీజేపీ నేతలు తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే పాదయాత్ర పేరిట హంగామా చేస్తున్నారని మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆరోపించారు. అవినీతిలో నిండా మునిగిన కాషాయ నేతలు తాము అధికారం కోల్పోగానే ఇప్పుడు అవినీతి జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని మంత్రి బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు.

బొగ్గు నుంచి సింథటిక్ నేచురల్ గ్యాస్ తయారీ ప్లాంటును ఏర్పాటు చేయడానికి ఒక జెవికై సిఐఎల్ & జిఐఐఎల్ సంతకాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 6 :మహారత్న హోదా కలిగిన రెండు ప్రముఖ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (సిఐఎస్ఇ స్) కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్), జిఐఐఎల్ (ఇండియా) లిమిటెడ్ (జిఐఐఎల్) ల మధ్య ఈ రోజు, అంటే 2024 ఆగస్టు 5న, ఒక ప్రతిష్టాత్మక సంయుక్త సంస్థ (ఏఎ) ను స్థాపించడానికి ఉద్దేశించిన ఒప్పందం కుదరడానికి విద్యుత్తు, సహజవాయువు మంత్రిత్వ శాఖ సహకారంతో బొగ్గు మంత్రిత్వ శాఖ మార్గాన్ని సుగమం చేసింది. సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్ (ఎస్‌సిజి) సాంకేతికతను ఉపయోగించుకొంటూ, బొగ్గు నుంచి సింథెటిక్ నేచురల్ గ్యాస్ (సిఎన్‌జి) ఉత్పత్తికి ఉద్దేశించిన ఒక ప్లాంటును ఏర్పాటు చేసే దిశలో ఒక ప్రధానమైన ముందడుగును ఈ ఒప్పందం సూచిస్తున్నది.

పశ్చిమ బంగాల్ లోని ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ స్ లిమిటెడ్ కు చెందిన రాణిగంజ్ ప్రాంతంలో ఏర్పాటుకానున్న ఈ ప్లాంటు గంటకు 80000 ఔఎ3 సామర్థ్యం కలిగివుండే సింథెటిక్ నేచురల్ గ్యాస్ (ఎస్ఎన్‌జి) ఉత్పత్తికి ఉద్దేశించింది. ఈ ప్లాంటు వార్షిక ఉత్పత్తి గంటకు 633.6 మిలియన్ ఔఎ3 చొప్పున నిర్ధారణ అయింది. దీనికి గాను 1.9 మిలియన్ టన్నుల (ఎబిఐ) బొగ్గు అవసరమవుతుంది. సిఐఎల్ ఈ బొగ్గును సరఫరా చేస్తుంది. బొగ్గు తాలూకు రసాయనిక సంపత్తులను ఉపయోగించుకోవడానికి మార్గాన్ని సుగమం చేసే నేషనల్ కోల్ గ్యాసిఫికేషన్ మిషన్ దిశలో రెండు కార్పొరేట్ దిగ్గజాల సహకారం, భాగస్వామ్యాలు ఒక ప్రధానమైన ముందంజ అని చెప్పాలి.

సింథెటిక్ నేచురల్ గ్యాస్ (ఎస్ఎన్‌జి) ఒక ఇంధన జనిత వాయువు. దీనిలో ప్రధానంగా మీథేన్, సిహెచ్4 (అఊ4) లు ఉంటాయి. ఇవి వేరువేరు రసాయనాలు, ఎరువుల ఉత్పత్తి లో ఫీడ్ స్టాక్ అన్నమాట. త్వరలో ఏర్పాటు కానున్న ప్లాంటు ముడిపదార్థాలను సమకూర్చుకోవడంలో సహాయకారి గా ఉంటూ, సహజ వాయువు దిగుమతిపై ఆధారపడడాన్ని తగ్గించడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్ మిషన్ ను ప్రోత్సహిస్తుంది.

సంయుక్త సంస్థ స్థాపన సంబంధ ఒప్పంద పత్రం పైన సిఐఎల్ పక్షాన సిఐఎల్ డైరెక్టర్ (వ్యాపారాభివృద్ధి) శ్రీ దేబాశీష్ నందా, జిఐఐఎల్ పక్షాన జిఐఐఎల్ డైరెక్టర్ (వ్యాపారాభివృద్ధి) శ్రీ ఆర్.కె. సింఘాల్ లు సంతకాలు చేశారు.

సంతకాల కార్యక్రమంలో బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎమ్. నాగరాజు మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి సిఐఎల్, జిఐఐఎల్ లు చాటిన నిబద్ధత ఒక రోల్ మాడల్ అవుతుందన్నారు. "బొగ్గు మంత్రిత్వ శాఖ అత్యున్నత ప్రాథమ్య రంగాలలో ఒకటి గ్యాసిఫికేషన్. భారతదేశంలో భారీ స్థాయిలో బొగ్గు నిక్షేపాలను కలిగివుంది. ఈ నిక్షేపాలను ప్రయోజనకరంగా, పర్యావరణ స్నేహపూర్వకమైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని శ్రీ ఎమ్. నాగరాజు అన్నారు. కర్బన ఉద్గారాల స్థాయిని తగ్గించడానికి మరిన్ని కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే దిశలో పథక రచన జరగవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. వయబుల్ గ్యాప్ ఫండింగ్ కు ఆర్థికపరమైన సమర్థన సహా ప్రభుత్వం వైపు నుంచి సాధ్యమైన అన్ని రకాలుగాను మద్దతుకు రంగం సిద్ధమైందని ఆయన అన్నారు. కోల్/లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టు కోసం మూడు కేటగిరీలలో భాగంగా 8,500 కోట్ల రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాల కోసం అర్హులైన బిడ్డర్లను (ప్రభుత్వ, ప్రైవేటు) ఆహ్వానిస్తూ, రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్ఎఫ్‌పి స్) ను 2024 మే 15న ప్రారంభించడమైందన్నారు. ఆర్ఎఫ్‌పి లను దాఖలు చేయడానికి 2024 నవంబరు 11న ఆఖరు తేదీ.

జిఐఐల్ (చైర్ మన్, మేనేజింగ్ డైరెక్టర్) శ్రీ ఎన్.కె. గుప్తా మాట్లాడుతూ సిఐఎల్, జిఐఐఎల్ ల బృందాన్ని అభినందించారు. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకుపోవాలంటే అందుకు ప్రభుత్వం నుంచి మరిన్ని అండదండలు అవసరమవుతాయని ఆయన అన్నారు.

పెట్రోలియమ్, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి (ఎమ్‌ఒపిఎన్‌జి) శ్రీ పంకజ్ జైన్ మాట్లాడుతూ, దేశంలో ఉద్గారాల సంబంధ లక్ష్యాన్ని చేరుకోవాలంటే కోల్ గ్యాసిఫికేషన్ వంటి పర్యావరణ మిత్రపూర్వకమైన సంస్థల ఏర్పాటు వంటి బొగ్గు తాలూకు ప్రత్యామ్నాయ వినియోగాల వైపు రాబోయే కాలంలో మొగ్గు చూపాలన్నారు. ఎస్‌సిజి (రాఅఉ) ఒక అభివృద్ధికి రాదగ్గ సాంకేతికత. అది బొగ్గును విలువైన సింథెటిక్ గ్యాస్ (రాఎని ణజీబ)గా మార్చుతుందని ఆయన అన్నారు. దీనిని మరింతగా శుద్ధి చేశామా అంటే గనక సింథెటిక్ నేచురల్ గ్యాస్ ఉత్పత్తికి తలుపులు తెరచుకొంటాయి. సింథెటిక్ నేచురల్ గ్యాస్ ను నేచురల్ గ్యాస్ కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవచ్చు. అంతేకాకుండా, డౌన్‌స్ట్రీమ్ కెమికల్స్ ఉత్పత్తి ప్రక్రియలో ఫీడ్ స్టాక్ గా కూడా దీనిని వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం ఈ అవసరాలకు గాను దిగుమతులపై ఆధారపడుతున్నామని ఆయన వివరించారు.

సిఐఎల్ డైరెక్టర్, బిజినెస్ డెవలప్‌మెంట్ (బిడి) శ్రీ దేబాశీష్ నందా మాట్లాడుతూ, ప్లాంటు సమగ్ర సంభావ్యత నివేదికను రూపొందించే పనిని అప్పగించిన మెస్సర్స్ ప్రాజెక్ట్స్ అండ్ డెవలప్ మెంట్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రాజెక్టును ప్రాధాన్య ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఈ సంతకాల కార్యక్రమంలో పాలుపంచుకొన్నందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ, పెట్రోలియమ్, సహజ వాయువు మంత్రిత్వ శాఖ, సిఐఎల్, జిఐఐఎల్, ఇంకా పిడిఐఎల్ అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

హత్య కేసులు చేదించిన అధికారులకు సత్కారం..

కరీంనగర్, ఆగష్టు 6 :హత్య కేసులను చేదించడంతో పాటు నిందితులకు జీవిత ఖైదు పడేలా కృషిచేసిన పోలీస్ అధికారులను రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రత్యేకంగా సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ లు గతంలో పని చేసినటువంటి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన హత్య కేసుల్లో కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించడంతో పాటు త్వరితగతికన కేసును పూర్తి సాక్షాధారాలతో కోర్టుకు ఛార్జ్ షీటు దాఖలు చేసి నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ ప్రశంసా పత్రాలు అందజేశారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సబ్ డివిజన్ ఏసీపీగా పనిచేస్తున్న ఎం.రమేష్ గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ ఇన్ స్పెక్టర్ గా 2019 సంవత్సరంలో పనిచేస్తున్న సమయంలో క్రైమ్ నెంబర్ 293/19 అండర్ సెక్షన్ 302 ఐపిసి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి త్వరితగతికన విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, కోర్టు డ్యూటీ ఆఫీసర్ అండ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో నిరూపించగా నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. ఇందుకుగాను ఏసీపీ రమేష్ ను రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రత్యేకంగా అభినందించారు.

సాగర్ కాలువకు గండి.. నెట్టెంపాడులో మోటార్లు మొరాయింపు..

-కాలువలలో నీటి విడుదలకు బ్రేక్
-గండి పూడ్చేందుకు యద్ధప్రతిపాదికన చర్యలు
-మోటార్ల రిపేర్ కు బీహెచ్ ఈఎల్ పిలుపు

హైదరాబాద్, ఆగష్టు 6 : (నేటినిజం ప్రతినిధి): రిజర్వాయర్ల నుంచి నీటి విడుదల చేసే క్రమంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి.. సాగర్ ఎడమ కాలువకు గండి పడడంతో నీటి విడుదలను నిలిపివేశారు.. ఇక నెట్టెంపాడు ఎత్తిపోతల మోటార్లు మొరాయించడంతో నీటి పంపింగ్ నిలిపివేశారు..

సాగర్ కాలువకు గండి..

శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ కు భారీగా వరద వస్తుండటంతో అధికారులు సాగర్ గేట్లతో పాటు కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే సాగర్ ఎడమ కాలువలో నీరు భారీగా ప్రవహిస్తుండటంతో వరద కాలువకు గండి పడింది. అనుములు మండలం మారెపల్లి వద్ద భారీ గండి పడడంతో కాలువలోని నీరు పొలాల్లోకి భారీ ఎత్తున చేరుకున్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే ఎడమ కాలువలో నీటి విడుదలను ఆపివేసినట్లు తెలిపారు. అలాగే గండి పడిన ప్రదేశానికి చేరుకుని పూడిక పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించారు.

నెట్టెంపాడులో మోటార్లు మొరాయింపు..

సాగునీటి ఎత్తిపోతల పథకం నెట్టెంపాడు ప్రాజెక్ట్ కింద ఉన్న జూరాల నుంచి నీటిని ఎత్తిపోసే ఫేజ్-1 పంపులు సాంకేతిక సమస్యతో రాత్రి నుంచి ఆగిపోయాయి. పంపులకు అందించే ముఖ్యమైన సర్యూట్‌లో స్టాటికల్ ఫ్రీక్వెన్సీ కంపోనెంట్ (ఎస్ఎఫ్‌సీ) సమస్య కారణంగా నీటిని ఎత్తిపోసే పంపులు ఆగిపోయాయని అధికారులు చెప్పారు. అయితే, సాంకేతిక సమస్యను నెట్టెంపాడు ప్రాజెక్ట్ కింద ఉన్న పంపులను బీహెచ్ఈఎల్ కంపెనీ మాత్రమే సరిదిద్దేందుకు అవకాశం ఉంది. కాగా, ఆ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ కింద రూ.1.13 కోట్లు బాకీ పడింది. దీనిపై ఇరిగేషన్ అధికారులు బీహెచ్ఈఎల్ కంపెనీతో మాట్లాడారు. త్వరలోనే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో మోటార్ల రిపేర్ చేసేందుకు త్వరలో వస్తామని బీహెచ్ఈఎల్ అధికారులు చెప్పారు.

ప్రముఖ ఆలయ సందర్శనలో యశ్.. ఇంతకీ ఎక్కడికెళ్లాడో తెలుసా..?

హైదరాబాద్, ఆగష్టు 6 : (నేటినిజం ప్రతినిధి): కజీఎఫ్ ప్రాంచైజీతో వరల్డ్‌వైడ్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు కన్నడ స్టార్ యాక్టర్ యశ్. ప్రస్తుతం యశ్ టాక్సిక్ సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కాగా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉన్న యశ్ కాస్త విరామం తీసుకుని ఆధ్మాత్మిక సేవలో తరించాడు. ఇవాళ ధర్మస్థల టౌన్‌లోని ప్రముఖ బెల్లంగడి సూర్యనదాశివ రుద్ర ఆలయాన్ని కుటుంబసమేతంగా సందర్శించాడు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి యశ్ కుటుంబసభ్యులకు ఆశీర్వచనాలు అందించారు.

అనంతరం ఆలయ అన్నదాన సత్రంలో భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశాడు యశ్. ఆలయ సందర్శన సందర్భంగా సిబ్బందితో కలిసి దిగిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కేజీఎఫ్ ప్రాంచైజీ తర్వాత నటిస్తోన్న టాక్సిక్ చిత్రాన్ని పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ డైరెక్ట్ చేస్తున్నారు. ంఈజీతితీఎ ంజీశ్రీవ ఈనీత్ ఉతీనీలిని జజూబ ట్యాగ్‌లైన్‌తో యశ్ 19వ సినిమాగా రాబోతున్న ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్ పై వెంకట్ కే నారాయణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

బ్రదర్-సిస్టర్ సెంటిమెంట్ నేపథ్యంలో ఉండబోతున్న ఈ చిత్రాన్ని కథానుగుణంగా 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో చిత్రీకరించనున్నారట మేకర్స్. బెంగళూరులో అగ్రభాగం, కొంతభాగం శ్రీలంకలో టాక్సిక్ షూటింగ్ కొనసాగించనున్నారట మేకర్స్.

ప్రజాయుద్ధనౌక గద్దర్ ఆశయాలను కొనసాగిస్తాం

ఖమ్మం, ఆగష్టు 6 :(నేటినిజం ప్రతినిధి): ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను కొనసాగిస్తామని వక్తలు ప్రతిజ్ఞా చేశారు. వీరనారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం సమితి జిల్లా కార్యాలయంలో ఆ సమితి జిల్లా కార్యదర్శి స్పందన అధ్యక్షతన నిర్వహించిన గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూఖ్య ఉపేంద్ర బాయి మాట్లాడారు. తన ఆటపాటలతో తాడిత పీడిత, బహుజన ప్రజల తరపున గద్దర్ ప్రజాయుద్ధ నౌక గా మారి మరో ప్రపంచం కోసం తుపాకీ గుండును జీవితాంతం భరించారని, తన సైద్ధాంతిక నిబద్ధతను కోల్పోలేదని కొనియాడారు. గద్దర్ ఏ ఆశయ సాధనకు తన జీవితాన్ని అంకితం చేశారో ఆ ఆశయ సాధనకు తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. సమితి జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్.నజీమా మాట్లాడుతూ...విప్లవ పదానికి గద్దర్ పర్యాయ పదంగా ప్రజల హృదయాలలో చిరస్థాయి స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన ఆశయాలను తాము సాధిస్తామని తెలిపారు. వీర నారి మణుల ఆశయ సాధన సమితి సలహాదారులు పుల్లూరి నాగయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు గద్దర్ తన విరచిత గేయాలు, గళం ద్వారా మలిదశ ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని, తెలంగాణ ప్రజలకు గద్దర్ నిత్య స్మరణ కరత నిలిచి పోయారని కొనియాడుతూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రకటించారు. తొలుత గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు ఆహూతులు అందరూ గద్దర్ ఆశయాలు సాగిస్తామని ప్రతిజ్ఞ నిర్వతించారు. ఈ సందర్భంగానే జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలి, మలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రొఫెసర్, కొత్తపల్లి జయశంకర్ సార్ అలుపు ఎరుగని పోరాటం చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఆస్తిత్వానికి సార్ ప్రతీక లాంటి వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరనారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ, నాయకులు కల్పన, జ్యోతి, చందు, త్రివేణి, భవాని, నాగమణి, జాన్ బి పార్వతి, లలిత, లక్ష్మీకాంత, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బాణోత్ బద్రు, సురభి, రవీందర్ నాయక్, నాగేశ్వరావు, కృష్ణ, కార్తీక్, ప్రకాష్, వెంకటనారాయణ, అశోక్, మురళి, జగదీష్, శ్రీనివాస్, సురేష్ లు పాల్గొనగా వీరనారి మణుల ఆశయ సాధన సమితి సాంస్కృతిక విభాగం గాయకులు ఫక్రుద్దీన్, నారాయణ, కొమ్ము రమా, పెద్దపాక విజయలు గద్దర్, జయ శంకర్ సార్ లను స్మరిస్తూ పాటలు పాడారు.

ఎన్నికల్లో వైఎస్ జగన్‌కు బుద్ధి చెప్పినా, మార్పు రావడం లేదు : మంత్రి నిమ్మల

అమరావతి, ఆగష్టు 6 :ఏపీలో ప్రతిపక్షనేతగా కూడా ఉండడానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు అర్హత లేదని ప్రజలు స్పష్టమైన ప్రజా తీర్పు ఇచ్చినా కానీ ఇప్పటికి పద్ధతిలో మార్పు రావడం లేదని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

ఆఫ్ఘనిస్తాన్, అమెరికాను బెదిరించినట్లు ప్రభుత్వాన్ని జగన్, వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జగన్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఐదేండ్ల జగన్ పాలనలో నీటిపారుదల రంగాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. కాలువల్లో పూడికతీతను, మరమ్మతు పనులను చేపట్టలేదని ఆరోపించారు.

ఐదేళ్లలో ఇరిగేషన్ అధికారులు తమ పనులే మర్చిపోయిన పరిస్థితి ఉందన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో రిజర్వాయర్లు అన్నీ జలకళను సంతరించుకున్నాయని తెలిపారు. రాయల సీమకు తాగు, సాగు నీరు పుష్కలంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ వద్ద జలకళ సంతరించుకుందని, వరద నీరు సముద్రంలోకి వెళ్లకుండా ట్యాంక్‌లు నింపు కోవాలని సూచించారు. నిర్లక్ష్యంతో పనిచేసే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ప్రాధాన్యం ప్రకారం అధికారులు పని చేయాలని వెల్లడించారు.

పరామర్శల పేరుతో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు జగన్‌కు లేదని అన్నారు.

డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యంలను ఎలా చంపారో అందరికీ తెలుసునని చెప్పారు. ప్రభుత్వం వద్ద అభివృద్ధికి సరిపడనంతా నిధులు లేకపోయినా ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేయాలని అధికారులకు సూచిస్తున్నామని పేర్కొన్నారు.

షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చేందుకు నిరాకరించిన బ్రిటన్..

న్యూఢిల్లీ ఆగష్టు 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చేందుకు బ్రిటన్ నిరాకరించిందని సమాచారం.

ప్రస్తుతం ఆమె భారత్ లో ఉన్నారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం హసీనాకు ఆశ్రయం కల్పించడం కష్టతరమని బ్రిటన్ తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది.

దీంతో హసీనా ఇక కొంత కాలం భారత్ లోనే ఉండనున్నారు. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల కోటా తీవ్ర ఘర్షణలకు దారితీసింది.

అయినా ముస్లింలంతా ఒక్కటే అనే దేశంలో రిజర్వేషన్ల రచ్చ ఏమిటో..

పురిమల్ల ఫౌండేషన్
ఖమ్మం.
బాలలకు, యువతకు సువర్ణ అవకాశం!
మినీ నవలల పోటీ - 2024
పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి (ఇంటర్, డిగ్రీ) వరకు
అంశం :
ఏదైనా సామాజిక, పర్యావరణ పరిరక్షణ శాస్త్రీయ, మానవీయ సంబంధాలు
- 30 పేజీలకు తగ్గకుండా రాసే నవలలకే ప్రాధాన్యత.
- ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటుగా రెండు కన్సోలేషన్ బహుమతులు.
- మీ నవలలను పోస్ట్ లేదా కొరియర్ ద్వారా మాత్రమే పంపించాలి.
నవలలు పంపుటకు ఆఖరి తేది : సెప్టెంబర్ 30, 2024
నవలలు పంపవలసిన చిరునామా :
ఇ.నెం. 11-10-694/5, బురహాన్‌పురం,
ఖమ్మం - 507001.
సెల్ : 9494773969

పని చేయని సీసీ కెమెరాలు.. లేని సెక్యూరిటీ గార్డులు.. ప్రైవేట్ హాస్టళ్లలో భద్రత డొల్ల

-పని చేయని 'సీసీ'లు.. డీవీఆర్‌లు

-సెక్యూరిటీ గార్డులు లేకుండానే నిర్వహణ

హైదరాబాద్, ఆగష్టు 6 : (నేటినిజం ప్రతినిధి): ప్రైవేట్ హాస్టళ్లలో భద్రత కరువవుతున్నది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా

మారుతున్నది. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో పలు హాస్టళ్లను పోలీసులు తనిఖీలు చేపట్టగా, డొల్లతనం బయటపడింది. అనేక హాస్టళ్లలో పని చేయని సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డు వ్యవస్థ, హాస్టళ్లలో చేరే వారి పేర్లు సరిగా లేకపోవడం, దానికి సంబంధించిన రిజిస్టర్లను నిర్వహించకపోవడాన్ని పోలీసులు గుర్తించారు.

పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్, సీఐ శోభన్ నేతృత్వంలో 25 మంది సిబ్బంది ఈ తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే వివిధ హాస్టళ్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తుండడంతో పాటు మరికొన్నింటిలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వచ్చాయి. అలాగే పలు డ్రగ్స్ విక్రయ ముఠాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు సైతం వినిపించాయి. దీంతో పోలీసులు ప్రైవేట్ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

పని చేయని సీసీ కెమెరాలు

పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో గతంలో అనేక చోరీ ఘటనలు చోటు చేసుకున్నాయి. తాజాగా ఓ సెల్‌ఫోన్ సైతం అపహరణకు గురికాగా, సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగలను పట్టుకునేందుకు నానా తంటాలు పడ్డారు. నెల రోజుల కిందట పోలీస్ అధికారులు ..సుమారు 250 మంది హాస్టళ్ల యాజమాన్యాలను పిలిపించి..

నిబంధనలను పాటించాలంటూ.. స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా..ఏ ఒక్క హాస్టల్ యజమాని కూడా నిబంధనలను పాటించడం లేదన్న విషయం తాజా తనిఖీల్లో వెలుగు చూశాయి. సోమవారం అమీర్‌పేటలోని హ్యాపీ హోమ్స్, కావూరి మెన్స్ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించగా, సీసీ కెమెరాల వ్యవస్థ లేదు. ఉన్న కెమెరాలు పనిచేయకపోవడంతో పాటు దానిని భద్రపరిచే డీవీఆర్ పనిచేయడం లేదు.

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 250కి పైగా ప్రైవేట్ హాస్టళ్లు ఉన్నాయి. గతంలోనే ఆయా హాస్టళ్లను పరిశీలించిన పోలీసులు వారికి నోటీసులు సైతం జారీ చేశారు. అయినా యాజమాన్యాలు పట్టించుకోలేదు. తాజాగా జరిగిన తనిఖీల్లో సెక్యూరిటీ గార్డులే కనిపించలేదు. ఒక్క హాస్టల్‌లో కూడా సరైన సెక్యూరిటీ వ్యవస్థ లేదు. రాత్రి వేళల్లో హాస్టళ్ల వద్ద లైట్లు సైతం వెలుగడం లేదు. దీంతో తరచూ దొంగతనాలు జరుగుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. హాస్టళ్లలో చేరే వారి సమాచారం కూడా యాజమాన్యాల వద్ద లేకపోవడాన్ని గుర్తించారు. కొందరి ఆధార్ కార్డులు సైతం అస్పష్టంగా ఉన్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా నడిచే హాస్టళ్లపై చర్యలు

పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో 250 హాస్టళ్లు నడుస్తున్నాయి. అందులోచాలా హాస్టళ్లు సరైన నిబంధనలు పాటించడం లేదన్న విషయం మా దృష్టికి వచ్చాయి. దొంగతనాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులందాయి. ఇప్పటికే పలు హాస్టళ్ల యాజమాన్యాలకు నోటీసులు సైతం పంపించాం. సోమవారం జరిపిన తనిఖీల్లో సీసీ కెమెరాలు, ఫుటేజీల బ్యాకప్, సెక్యూరిటీ గార్డుల వ్యవస్థ లేకపోవడాన్ని గుర్తించాం. త్వరలోనే వారందరికీ నోటీసులు పంపించి కఠిన చర్యలు తీసుకుంటాం.

ఏపీలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు.. సీఈవోతో చంద్రబాబు కీలక చర్చలు

అమరావతి, ఆగష్టు 6 :ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులపై దృష్టి సారించిన సీఎం చంద్రబాబు నాయుడు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే యూట్యూబ్ గ్లోబల్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఇంఇంఅ హెడ్ సంజయ్ గుప్తాతో ఇవాళ సమావేశమైన చంద్రబాబు ఏపీలో యూ ట్యూబ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం వారితో ఆన్‌లైన్‌లో సమావేశమైన చంద్రబాబు నాయుడు.. ఏపీలో పెట్టుబడుల గురించి చర్చించారు. ఈ విషయాన్ని చంద్రబాబు నాయుడు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా వెల్లడించారు.

యూట్యూబ్ గ్లోబల్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఇంఇంఅ హెడ్ సంజయ్ గుప్తాతో సమావేశం కావడం చాలా ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. స్థానిక భాగస్వాములతో కలిసి ఏపీలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుపై వారితో చర్చించామని తెలిపారు. యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు ద్వారా కంటెంట్, స్కిల్ డెవలప్‌మెంట్, ఏఐ, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ వంటి వాటిపై ప్రత్యేకంగా పరిశోధనలు చేయవచ్చని అన్నారు. అందుకే యూట్యూబ్ అకాడమీకి సంబంధించి అమరావతిలో భాగమైన మీడియా సిటీలో సాంకేతిక సహాయం అందించడానికి ఉన్న అవకాశాలను వారితో చర్చించామని చంద్రబాబు వెల్లడించారు.

చదువుకున్నోళ్లే చెత్తేస్తున్నారు.. పరిశుభ్రత పెంపొందేలా ప్రజలు సహకరించాలి: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

-పచ్చదనం.. పరిశుభ్రత పెంపొందేలా ప్రజలు సహకరించాలి

-'స్వచ్ఛదనం.. పచ్చదనం' ప్రారంభోత్సవంలో మేయర్ గద్వాల్

హైదరాబాద్, ఆగష్టు 6 : (నేటినిజం ప్రతినిధి): చదువుకున్న వాళ్లే రహదారులపై చెత్త వేస్తున్నారని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ చెత్త వేసే ప్రాంతాల(జీవీపీ)ను ఉదయం శుభ్రం చేసినా.. సాయంత్రం వరకు మళ్లీ వ్యర్థాలు పేరుకుపోతున్నాయన్నారు. చదువుకున్న వారే రహదారులపై చెత్త వేస్తున్నారని మేయర్ పేర్కొన్నారు. సోమవారం ఎన్‌బీటీనగర్‌లో 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని కమిషనర్ ఆమ్రపాలి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి ప్రారంభించారు.

అనంతరం మేయర్ మాట్లాడుతూ గ్రేటర్‌లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికతో ముందుకెళుతున్నామన్నారు. గ్రేటర్‌లో 4 వేలకు పైగా స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరణ జరిగినా.. ఇంకా వ్యర్థాలను బయట వేస్తున్నారన్నారు. గ్రేటర్‌లో పచ్చదనం, పరిశుభ్రత పెంచేందుకు 5 రోజుల పాటు సుందరీకరణతో పాటు పరిశుభ్రత పనులు చేపడుతున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. కుకల నుంచి జాగ్రత్తగా ఉండాలని, చిన్న పిల్లలను తల్లిదండ్రులు ఒంటరిగా బయటకు పంపొద్దని

సూచించారు. కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ప్రతి ఒకరూ నగరాన్ని శుభ్రంగా ఉంచాలని, రోడ్డుపై చెత్త వేయొద్దని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి కోరారు. ఖైరతాబాద్ పరిధిలో 700 స్వచ్ఛ ఆటోలు ఇంటింటి నుంచి చెత్తను సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒకరూ స్వచ్ఛ ఆటోలకే వ్యర్థాలను అందజేయాలన్నారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 24/7 సిబ్బందితో పాటు అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, చీఫ్ ఎంటమాలజీ డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ, శంకరావూర్ గ్రామాల్లో నిర్వహించిన 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌కుమార్ భాగస్వాములయ్యారు. గ్రామస్తులతో కలిసి ర్యాలీ తీశారు.

చెత్త ఊడ్చి..

కాచిగూడలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పచ్చదనం-పరిశుభ్రత' కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెత్తను ఊడ్చి.. ట్రాలీలో వేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్‌మీడియెట్ విద్యాధికారి ఒడ్డెన్న, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపికి మరో గుడ్ న్యూస్- రూ.7226 కోట్లు కేంద్రం శాంక్షన్

అమరావతి, ఆగష్టు 6 : ఏపీలో కూటమి ప్రభుత్వానికి కేంద్రంలో ఎన్డీయే సర్కార్ ఇవాళ మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే ఈసారి కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు సాయం చేయనున్నట్లు ప్రకటించిన కేంద్రం అన్నట్లుగానే ఇవాళ ఓ కీలక నిర్ణయం వెలువరించింది. రాష్ట్రంలో జాతీయ రహదారుల పనుల కోసం ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.7226 కోట్ల మొత్తం ఇచ్చేందుకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు వెలువరించింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ద్వారా ఈ మొత్తం ఖర్చు చేస్తుంది.

దేశవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టే జాతీయ రహదారుల నిర్మాణ పనుల కోసం కేంద్ర ఉపరితల రవాణామంత్రిత్వ శాఖ ఇవాళ వార్షిక ప్రణాళిక విడుదల చేసింది. ఇందులో ప్రతీ రాష్ట్రంలోనూ జాతీయ రహదారి పనుల కోసం ఖర్చు చేసేందుకు ఆమోదం తెలిపిన నిధుల వివరాలను ప్రకటించింది. దీనిలో మహారాష్ట్ర, బీహార్, యూపీ తర్వాత ఏపీకే రూ.7226 కోట్ల భారీ మొత్తం ఖర్చు పెట్టేందుకు కేంద్రం అంగీకరించింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు వచ్చిన ప్రతిపాదనల మేరకు ఈ నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది.

కేటగిరీ వన్ జాతీయ రహదారి ప్రాజెక్టుల కోసం ఈ నిధులు ఖర్చుపెట్టేందుకు మొత్తం 17 రాష్ట్రాలకు రూ.71112 కోట్ల కేటాయింపుకు కేంద్రం ఎంపిక చేసింది. ఇందులో మహారాష్ట్రకు అత్యధికంగా రూ.19023 కోట్ల నిధులు ఖరారు చేయగా.. ఆ తర్వాత బీహార్ కు రూ.10720 కోట్లు, యూపీకి రూ.7860 కోట్లు, ఏపీకి రూ.7226 కోట్లు కేటాయించారు. అలాగే కేటగిరీ 2 రాష్ట్రాల్లో తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలున్నాయి. ఇందులో తెలంగాణకు రూ.5650 కోట్ల నిధులు కేటాయించారు.

మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అమానుషం

-సీఐ రామిరెడ్డిని వెంటనే డిస్మిస్ చేయాలి

-ధర్మ చక్రం అధ్యక్షురాలు యామినీ లక్ష్మీ డిమాండ్

హైదరాబాద్ ఆగష్టు 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);షాద్ నగర్ లో బంగారం దొంగలించిందనే అనుమానం తో మహిళ అయినా సునీత బటలు ఉడతీసి థర్డ్ డిగ్రీ ని ప్రయోగించడం అమానుషమని ధర్మ చక్రం అధ్యక్షురాలు కుమారి యామినీ లక్ష్మీ విమర్శించారు. ఈ దారుణానికి పడిగట్టిన సీఐ రామిరెడ్డిని వెంటనే డిస్మిస్ చెయ్యాలని ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేడొక ప్రకటనలో డిమాండ్ చేసారు. సునీత దళితురాలు కావడమే తప్పు అని ఆమె ప్రశ్నించారు. ఆమె స్థానంలో అగ్రవర్ణానికి చెందిన మహిళా ఉంటె అలాగే ప్రవర్తించేవారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినా.. పాలన మారలేదని.. అధికారుల నిర్లక్ష్య ధోరణి అలానే ఉందని.. ముఖ్యంగా పోలీస్ వ్యవస్థ అధికార దుర్వినియోగం చేస్తుం దని తీవ్రంగా విమర్శించారు.. వెంట నే బాధితురాలు సునీత కుటుంబానికి న్యాయం చెయ్యాలని..ప్రభుత్వాన్ని కోరారు. నిజానిజాలు తెలుసుకోకుండా శిక్షించే అధికారం ఎవరిచ్చారని యామినీ లక్ష్మీ ప్రశ్నించారు..

దళితబంధు పథకయూనిట్ల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఆగష్టు 6 :(నేటినిజం ప్రతినిధి): చింతకాని మండలంలో మంజూరైన దళితబంధు పథక యూనిట్ల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చింతకాని మండల గ్రామ దళిత బంధు ప్రత్యేక అధికారులతో దళిత బంధు యూనిట్ల పరిశీలనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చింతకాని మండలంలో స్యాచురేషన్ మోడ్ లో దళితబంధు పథకాన్ని అమలు చేశారన్నారు. మండలంలోని 25 గ్రామాల్లో 3462మంది లబ్ధిదారులను గుర్తించగా, 1888 మంది లబ్ధిదారులకు దళిత బంధు సంపూర్ణ లబ్ధిని అందించగా, మిగతా 1574మంది లబ్ధిదారులకు మొదటి దఫా యూనిట్ల మొత్తం మంజూరుచేయడం జరిగిందన్నారు. దళితబంధు గ్రామ ప్రత్యేక అధికారులు మొదటి యూనిట్ మొత్తం మంజూరు చేసిన లబ్ధిదారులకు సంబంధించి యూనిట్లు, వారి స్థితిగతుల గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. యూనిట్లు గ్రౌండింగ్ అయి, సక్సెస్ గా రన్ అవుతూ, రెండో విడత మంజూరుకు ఎదురు చూస్తున్నవి లేదా మరో క్రొత్త యూనిట్ మంజూరు ఆవశ్యకత ఉన్నది విచారణ చేయాలన్నారు. రెండో దశలో యూనిట్లు మంజూరై కొంత కాలం నడిచి ఫెయిల్ అయినవి గుర్తించి, అట్టి యూనిట్ల విషయమై డిఆర్డీఏ ఏపీఎంల సహకారంతో విచారించి అనుభవం లేక ఫెయిల్ అయింది, కారణాలు తెలుసుకొని, రిహాబులిటేషన్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. మూడో దశలో దారి మళ్ళిన యూనిట్లు గుర్తించి, ప్రస్తుతం ఫిజికల్ గా లబ్ధిదారుల వద్ద లేనివాటి పై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయి ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి, సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఎస్సి కార్పొరేషన్ సహాయ ఎక్జిక్యూటివ్ సంచాలకులు నవీన్ బాబు, దళిత బంధు చింతకాని మండల గ్రామ ప్రత్యేక అధికారులు తదితరులున్నారు.

నిర్మల్‌లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

-బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ ఆగష్టు 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నిర్మల్ లో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులకు నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (గాజులపేట) సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు

అందజేశారు.నిర్మల్ నియోజకవర్గంలోని సోన్, నిర్మల్ రూరల్, సారంగాపూర్, నర్సాపూర్, దిలవార్ పూర్. మండలాలకు. చెందిన. 269మంది లబ్దిదారులకు రూ. 63,71, 000/- చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నోలో ప్రో. జయశంకర్ జయంతోత్సవాలు

కరీంనగర్, ఆగష్టు 6 :(నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాతెలంగాణ ఏర్పాటులో ఆచార్య జయశంకర్ సార్ పాత్ర చాలా ఆదర్శనీయమైనదని, స్ఫూర్తిదాయకమని, చారిత్రాత్మకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి.నరేందర్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ చాలా గొప్ప విద్యావేత్త అని మరియు రచయిత అని కొనియాడారు. వారు చేసిన ప్రసంగాలు నేటికి చాలా ప్రాచుర్యంలో ఉండడమే కాకుండా వాటిని చదివి చాలా మంది స్ఫూర్తి పొందినవారున్నారని చెప్పారు. నిరంతరం వారి కృషి మరియు పట్టుదల చాలా అభ్యేదయమైనదని గుర్తించారు. ఎంతో మంది తెలంగాణ ముద్దుబిడ్డల ఆత్మహత్యలను నియంత్రించి పోరాటం వైపు మళ్లించి వారికి తగిన గుర్తింపునిచ్చారని చెప్పారు.

నిగర్విగా, నిస్వార్థపరునిగా, సౌమ్యునిగా, మృదుస్వభావిగా, పోరాటయోధుడుగా ఖ్యాతి ఘడించి తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి తెర తీసారని ప్రశంసించారు. వారి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై కేంద్రంలో చాలా కదలిక వచ్చిందని మరియు సరైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. చివరి శ్వాస వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావాలని ధృఢసంకల్పంతో జీవించి ఉన్నారని చెప్పారు. వారి ధ్యాస మరియు శ్వాస తెలంగాణ ఏర్పాటుతో ముడిపడిందని తెలిపారు.

తెలంగాణ ఏర్పాటుకై అనేక కార్యక్రమాలను రూపొదించి విజయవంతంగా అమలుపర్చారని తెలిపారు. తెలంగాణ జాతిపితగా కొందరు అభివర్ణించారని అందులో ఎటువంటి సంశయం లేదని చెప్పారు. గల్లి నుండి ఢిల్లీ వరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై పోరాటలు ఉధృతం చేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం సాధించే దిశగా పోరాటాన్ని కొనసాగించారని చెప్పారు. ఆచార్య జయశంకర్కి జై జయశంకర్ జోహార్... జోహార్ అనే నినాదాలతో జయంతోత్సవాలకు వన్నె తెచ్చారు. కొంత మంది విద్యార్థులు వారి సేవలను స్మరించుకొని స్ఫూర్తి నింపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో మైనారిటీలకు భద్రత కరవు : బీజేపీ ఎంపీ

న్యూఢిల్లీ, ఆగష్టు 6 :బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితిపై బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ ఆందోళన వ్యక్తం చేశారు. తివారీ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో నెలకొన్న పరిస్థితులు విచారకరంగా ఉన్నాయని అన్నారు. శాంతిభద్రతల పరిస్థితి కుప్పకూలిందని, ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిందని, ఎక్కడ చూసినా అరాచకం రాజ్యమేలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.బంగ్లాదేశ్‌లో మైనారిటీలు అభద్రతతో సమస్యలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. ఈరోజు పార్లమెంట్ వేదికగా విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ బంగ్లా పరిస్థితిపై సవివర నివేదిక సమర్పించారని తెలిపారు. ఈ సంక్లిష్ట సమయంలో విపక్షం యావత్తూ ప్రభుత్వం వెంట నిలిచినందుకు తాను విపక్షాన్ని ప్రశంసిస్తున్నానని చెప్పారు. ఈ అంశాన్ని అంతర్జాతీయ స్థాయిలో లేవనెత్తి పరిష్కారం చూపేందుకు భారత్ చొరవ చూపుతుందని తాను భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

కాటేదాన్‌లో బోల్తాపడ్డ బస్సు.. చిన్నారులకు గాయాలు..!

హైదరాబాద్, ఆగష్టు 6 : (నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ నగర పరిధి కాటేదాన్‌లో ఓ పైవేటు పాఠశాలలో బస్సు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో పలువురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్కూల్ యాజమాన్యం పిల్లలను సమీపంలోని ఆసుపత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నది. బస్సు బోల్తాపడిన సమయంలో బస్‌లో దాదాపు 40 మంది వరకు విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తున్నది. ఘటనలో 30 మంది విద్యార్థులకు గాయాలయ్యాయని సమాచారం. ఇందులో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. బస్ బోల్తాపడడానికి కారణం బ్రేక్ ఫెయిల్ కారణమని, ధాంతోనే అదుపుతప్పి బోల్తాపడినట్లు స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో భారీగా బంగారం..

సంగారెడ్డి, ఆగష్టు 6 :సంగారెడ్డి జిల్లాలో పోలీసులు ఇవాళ భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద జాతీయ రహదారిపై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తనిఖీలు చేపట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు సుమారు 4.8 కిలోల బంగారు ఆభరణాలను పట్టుకున్నారు.

ముంబయి నుంచి హైదరాబాద్‌కు వీటిని తరలిస్తున్నట్లుగా గుర్తించారు. సరైన పత్రాలు లేకపోవడంతో చంద్రేష్ నుంచి ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. బంగారంతో పాటు, దాన్ని తరలిస్తున్న వ్యక్తిని సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ను సందర్శించిన సీఎం రేవంత్..

హైదరాబాద్, ఆగష్టు 6 :అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ప్రస్తుతం న్యూయార్క్ నగరంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు, చర్చలు జరుపుతోంది. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజీ, అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజీని రేవంత్‌రెడ్డి సందర్శించారు. సీఎం వెంట మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు : భగవంత్ మాన్

న్యూఢిల్లీ, ఆగష్టు 6 : మోదీ సర్కార్ అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసు బనాయించి జైలుకు పంపిందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు కానీ ఆయన ఆలోచనలను మీరు ఎలా నిర్బంధిస్తారని ప్రశ్నించారు. హోషియార్పూర్‌లో భగవంత్ మాన్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.కేజ్రీవాల్ సిద్ధాంతాన్ని విశ్వసించే కోట్లాది ప్రజలను మీరు ఏం చేస్తారని నిలదీశారు. ప్రజలను నిరంకుశంగా అణిచివేస్తే వారు కొన్నేండ్ల పాటు మౌనం దాల్చవచ్చని కానీ 20 ఏండ్ల అనంతరం వారు మేల్కొంటే ఏం జరుగుతుందో ఇవాళ బంగ్లాదేశ్‌లో చూస్తున్నామని చెప్పారు. ప్రజల ఆగ్రహం కట్టలుతెంచ ంకోవడంతో బంగ్లాదేశ్ ప్రధాని తన పదవికి రాజీ నామా చేసి అరగం టలోనే పారిపోయారని చెప్పారు.

ప్రధాని నివాసం నుంచి ప్రజలు వస్తువులను తీసుకువెళ్లారని చెప్పారు. దీర్ఘకాలం ప్రజలను వేధిస్తే ఇదే జరుగుతుందని హెచ్చరించారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని, కానీ మీరు మీ సొంత కుటుంబాలకు వేలు చేయడంలో తలమునకలయ్యారని, ఇందుకు బంగ్లాదేశ్ ఉదంతమే గొప్ప పాఠమని భగవంత్ మాన్ అన్నారు.

విశ్వకర్మ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు...

-రక్తదానం చేసిన విశ్వకర్మ నేతలు...

కరీంనగర్, ఆగష్టు 6 :(నేటి నిజం (ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ ఆచార్య జయ శంకర్ జయంతి వేడుకలను మంగళ వారం రోజున విశ్వకర్మ వేదిక ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశం కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విశ్వకర్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండోజు లక్ష్మయ్య సూచనతో జిల్లా ,నగర విశ్వబ్రాహ్మణ నాయకులు, విశ్వబ్రా హ్మణ వేద పండితులు రక్తదాన శిబిరం నిర్వ హించి రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు అందిం చారు.ఇట్టి కార్యక్రమ ంలో రాష్ట్ర ఉ పాధ్యక్షులు షకల్ల హరిహరా చారి , రాష్ట్ర కార్యదర్శి ఊకంటి ఓంకార్, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ శ్రీరామోజు రవీంద్ర చారి, నగర కన్వీనర్ తిప్పారపు శ్రీనివాస్, జిల్లా కోకన్వీనర్ కొత్తపల్లి బ్రహ్మచారి, గోగులకొండ శ్రీనివాస్, దయాసాగర్ , పట్టణ కో కన్వీనర్ కళికోట మోహన్ కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శి రాకేష్ శర్మ , కోశాధికారి ముత్తోజు కృష్ణమాచారి , ప్రోగ్రాం నిర్వాహకులు శ్రీమంతుల సదాశ్రీ , వంగల శ్రీధర్ ,గుండోజు వేణు పాల్గొన్నారు.

ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు ప్రణాళిక బద్ధంగా కృషిచేయాలి: జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఆగష్టు 6 :(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులతో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకై చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యా యుల హాజరుపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులను 80శాతం పైన హాజరు వాళ్లను, 50 నుండి 80శాతం మధ్య హాజరు, 50 శాతం లోపల హాజరు విద్యార్థులను మూడు విభాగాలుగా గుర్తించి 50నుండి 80శాతం మధ్య హాజరు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి క్రమం తప్పకుం డా పాఠశాలకు హాజరయ్యేలా చూడా లన్నారు. ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలని వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టాలని టిఎల్ఎం ల రూపకల్పన చేయాలన్నారు. ప్రతి సబ్జెక్ట్ పై, అంశంపై బెస్ట్ టిఎల్ఎం లను రూపొందించి పాఠశాలలకు అందజేయాలన్నారు. ఇంటివద్ద తల్లిదండ్రులు, తమ పిల్లల చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. పేరెంట్, టీచర్ మీటింగ్ లు బాధ్యతగా నిర్వహించాలన్నారు. పిటిఎం లలో తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులతో వారి పిల్లల చదువుపై చర్చించాలన్నారు. డెమో తరగతులు నిర్వహించి తల్లిదండ్రులకు చూపాలన్నారు. తరగతులు, పాఠశాల వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రులు, పిల్లలతో కలిసి క్రీడాపోటీలు నిర్వహించాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ప్రణాళిక చేయాలన్నారు. పాఠశాలల్లో స్థలం ఉన్నవాటిని గుర్తించి న్యూట్రి గార్డెన్ల పెంపకానికి చర్యలు తీసుకోవాలన్నారు. గార్డెన్ నిర్వహణ పిల్లలు, ఉపాధ్యాయులు చేపట్టాలన్నారు. వచ్చే వారంలోగా ప్రతి మండలంలో కనీనం 15పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా మెరుగైన బోధనా పద్ధతులను ఉ పాధ్యాయులు అనుసరించే విధంగా చూడాలన్నారు. పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని, పిల్లలు చక్కగా ఎదిగి ప్రయోజకులైతే, ఆయా పాఠశాలలకు, ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవికుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సి హెచ్. రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు.. ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసిన వాతావరణశాఖ

హైదరాబాద్, ఆగష్టు 6 : (నేటినిజం ప్రతినిధి): తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉ పరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.

నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉ ంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

ఎల్ఐసి వారి సరికొత్త పాలసీల ప్రారంభం

కరీంనగర్, ఆగష్టు 6 :(నేటినిజం ప్రతినిధి) లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరో నాలుగు కొత్త పాలసీలను మంగళవారం ప్రజలకు అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా కరీంనగర్ డివిజన్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్వీ ప్రసాద్ రావు పాలసీల పోస్టర్లను ఆవిష్కరించారు. యువ టర్మ్ పాలసీ, యువ క్రెడిట్ పాలసీ, యువ డిజి టర్మ్ పాలసీ, యువ డిజి క్రెడిట్ పాలసీ పోస్టర్ లను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతరం అవసరాలకు అనుగుణంగా అతి తక్కువ ప్రీమియంతో, అత్యధిక భీమా రక్షణ తో ఈ పాలసీలను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పాలసీలను 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఎవరైనా తీసుకోవచ్చని తెలిపారు. సింగిల్ ప్రీమియం మరియు రెగ్యులర్ ప్రీమియం లిమిటెడ్ ప్రీమియం పద్ధతులలో చెల్లింపులు జరపడానికి అను కూలంగా ఈ పాలసీలు ఉన్నాయని తెలిపారు. ఈ పాలసీలను ఆన్లైన్లో కానీ, ఆఫ్ లైన్ లో కానీ తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్కె శ్రీనివాస్ సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా ప్రోడక్ట్ మేనేజర్ బి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో

మహాకవి సినారె కళాపీఠం

(సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ)

మహాకవి డా॥ సి.నారాయణ రెడ్డి గారి 93వ జయంతి సందర్భంగా

సినారె సాహిత్య పురస్కారాల ప్రదానం

ముఖ్య అతిథి : డా॥ జిల్లేల చిన్నారెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

సభాధ్యక్షులు : డా॥ నందిని సిధారెడ్డి గారు ప్రముఖకవి
తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు

విశిష్ట అతిథి : శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి గారు
శాసనసభ్యులు, ఇబ్రహీంపట్నం

ప్రత్యేక అతిథి : శ్రీ బైస దేవదాసు గారు
' నేటినిజం' దినపత్రిక సంపాదకులు

ఆత్మీయ అతిథులు : డా॥ గంటా జలంధర్ రెడ్డి గారు
అధ్యక్షులు, తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి
శ్రీ దాసరి దయానంద్ రెడ్డి గారు
ప్రముఖ సామాజ సేవకులు
శ్రీ కనుమను సునీల్ గారు
కౌన్సిలర్, (కమ్మగూడ) తుర్కయంజాల్ మున్సిపాలిటీ

కార్యక్రమ సమన్వయం : డా॥ పోరెడ్డి రంగయ్య గారు
అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ

మహాకవి సినారె సాహిత్య పురస్కారాలు - 2024

జీవన సాఫల్య పురస్కార స్వీకర్త
డా॥ టి. గౌరీశంకర్ గారు, ప్రముఖ సాహితీవేత్త
పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం

సాహితీ పురస్కార గ్రహీతలు

డా॥ చీవెళ్ళ సీతాలక్ష్మి గారు
హైదరాబాద్
శ్రీ కన్నోజు లక్ష్మీకాంతం గారు
హైదరాబాద్
శ్రీ సంగెనేని రవీందర్ గారు
ముంబయి, మహారాష్ట్ర
శ్రీ వై.హెచ్.కె. మోహన్ రావు గారు
పిగుదురాళ్ళ, పల్నాడు, ఆంధ్రప్రదేశ్
శ్రీమతి సమ్మెట ఉమాదేవి గారు
ఖమ్మం
శ్రీ బూర్ల వెంకటేశ్వర్లు గారు
కరీంనగర్
శ్రీ బిల్ల మహేందర్ గారు
వరంగల్
డా॥ కాసర్ల నరేశ్ రావు గారు
నిజామాబాద్
శ్రీ ద్యావరి నరేందర్ రెడ్డి గారు
రంగారెడ్డి

ఏ.బి.ఆర్. కన్వెన్షన్ ఏ/సి బాంక్వెట్ హాల్
(ఎ.ఆర్.ఆర్. కాంప్లెక్స్) తుర్కయంజాల్ (సాగర్ రోడ్) హైదరాబాద్
తేది: 10-08-2024 (శనివారం) సమయం: ఉ॥ 10.00 గం॥లకు

ఆహ్వానించువారు
మల్లికేడి రాములు, అధ్యక్షులు
మహాకవి సినారె కళాపీఠం సెల్: 8897726645

ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని కోర్టుకు వెళతాం : వైఎస్ జగన్

అమరావతి, ఆగష్టు 6 : ఏపీలో వైసీపీ శ్రేణులు, ప్రజలపై జరుగుతున్న దాడులపై హైకోర్టు సుప్రీం కోర్టుల కు వెళతామని, రాష్ట్రంలో ఎందుకు రాష్ట్రపతి పాలన విధించకూడదో కోర్టులను అడుగుతా మని మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. టీడీపీ శ్రేణుల దాడుల్లో గాయపడ్డ వైసీపీ కార్యకర్తలను మంగళవారం విజయవాడ ఆస్పత్రిలో పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యారని ఆరోపించారు. మహిళలు, చిన్నపిల్ల లపై అఘాత్యాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఏపీలో దాడులు, కిరాతాలకు పాల్పడి ఏం సాధిస్తారని చంద్రబాబును ప్రశ్నించా రు. కొత్త ప్రభుత్వం ఏర్పడితే ప్రభుత్వంపై వ్యతిరేకత రావడానికి సమయం పడుతుందని, కాని కూటమి ప్రభుత్వానికి కొద్ది సమయంలో వ్యతిరేకత ఫాస్ట్‌గా ప్రారంభమయిందని ఆరోపించారు.

కక్షలు, కార్పణ్యాలు తీర్చు కోవాలని చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నారని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి భయాందోళనలు నెలకొని ఉ న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రోజులు ఒకేలా ఉండవని తామూ అధికారంలోకి వస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొనసాగుతున్న దాడులను జాతీయ స్థాయికి తీసుకెళ్లి వివరించామని తెలిపారు. దాడులతో ప్రజలు ఎవరూ కూడా భయపడరని, ఇది కోపంగా మారి ప్రభుత్వాన్ని, పార్టీని బంగాళా ఖాతంలోకి కలిపే పరిస్థితులు వస్తాయన్నారు. చదువులను, వైద్యాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.

విశాఖ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కూటమి ప్రభుత్వం విజయం సాధించాలి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

అమరావతి, ఆగష్టు 6 :భవిష్యత్‌లో జరుగబోయే విశాఖ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించేలా అందరూ సహాయ, సహకారాలు అందించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం విజయవాడలోని మంగళగిరి పార్టీ కార్యాలయంలో విశాఖపట్నంకు చెందిన 5గురు వైసీపీ కార్పొరేటర్లు జనసేన పార్టీలో చేరా రు.

ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విభజన తరువాత రాష్ట్రం బలంగా ఉండాలనే లక్ష్యంతో కలిసి పనిచేశామని అన్నారు. వ్యక్తిగతంగా తనకు వైసీపీ శత్రువు కాదని అన్నారు. నాయకుల మాటల విధానం పార్టీ నష్టపోతుందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉ ంటుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గాలి, నీటి కాలుష్య సమస్య వైజాగ్‌లో ఎక్కువగా ఉందని వెల్లడించారు. కాలుష్యాన్ని నివారించేందుకు కార్పొరేటర్లపై బాధ్యత ఎక్కువగా ఉందని తెలిపారు.

విద్యా సంస్థలలో హిజబ్ నిషేధంపై విచారణ చేపట్టనున్న సుప్రీంకోర్ట్

న్యూ దిల్లీ ఆగష్టు 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాలేజ్ క్యాంపస్ లోపల హిజబ్, బుర్ఖా, నఖాబ్ ధరించడాన్ని నిషేధిస్తూ ఒక ముంబై కళాశాల యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని బాంబే హైకోర్టు సమర్థించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారణ కోసం లిస్టింగ్ చేయాలని ఆదేశించినట్లు సుప్రీంకోర్టు మంగళవారం తెలిపింది. చెంబూర్ ట్రాంబే ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన ఎన్‌డి ఆచార్య, డికె మరఠాఏ కళాశాలలో హిజబ్, బుర్ఖా, నఖాబ్ ధారణను నిషేధించారు. అయితే దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లలో జోక్యం చేసుకోలేమని, ఆ నిబంధనలను విద్యార్థుల ప్రాథమిక హక్కుల ఉ ల్లంఘనగా పరిగణించలేమని జూన్ 26న బాంబే హైకోర్టు తెలిపింది. క్రమశిక్షణను పాటించాలన్న ఉ ద్దేశంతోనే డ్రెస్ కోడ్ అమలు చేస్తారని, ఇది విద్యా సంస్థ పాలన,స్థాపనకు సంబంధించి కళాశాల యాజమా న్యానికి ఉన్న ప్రాథమిక హక్కని హైకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది. మంగళవారం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఎదుట న్యాయవాది అబీహా జైదీ ఈ పిటిషన్‌ను ప్రస్తావిస్తూ అత్యవ సరంగా దీనిపై విచారణ చేపట్టాలని అర్థించారు. దీనికి ధర్మాసనం స్పం దిస్తూ ఈ పిటిషన్ విచారణ బాధ్యతను వేరే ధర్మాసనానికి అప్పగించామని, త్వరలోనే ఇది లిస్టింగ్ అవుతుందని ధర్మాసనం తెలిపింది.

ఆచార్య జయశంకర్ కు ఘనంగా నివాళులు

-ప్రజాసంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు.

కరీంనగర్, ఆగష్టు 6 :(నేటినిజం ప్రతినిధి) తెలంగాణా ఉద్యమ శిఖరం ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం కరీంనగర్ లో ఆయన విగ్రహానికి రైతు ప్రజాసంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతానికి ఆరు దశాబ్దాల పాటు జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరంగా జయశంకర్ ను అభివర్ణించారు.

స్వరాష్ట్ర సాధన కోసం అనునిత్యం పరితపించి, అందుకోసం తన జీవితాన్నే అంకితం చేసి, మలి దశ ఉద్యమానికి సిద్ధాంత కర్తగా, తెలంగాణా స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన గొప్ప మహనీయులు ఆచార్య జయశంకర్ అని పోలాడి రామారావు అభివర్ణించారు.

తెలంగాణజాతిపితగా ప్రో"జయశంకర్ సార్ ను ప్రకటించాలి

- ఉమ్మడి ఖమ్మంజిల్లా తెలంగాణఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీచైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు

ఖమ్మం, ఆగష్టు 6 :(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలో మంగళవారం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉ ద్యమకారుల పోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్, ప్రజాగాయకుడు గద్దర్, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ జహీర్ అలీ, తెలంగాణ చిన్నమ్మగా పేరొందిన నుష్మ స్వరాజ్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వీరు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో ఎంతో సహకరించార ని వీరి త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పడిందని అలాగే వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నా రు. ఇలాంటి మహనీయులను మనం కోల్పోవడం చాలా బాధాకరమని ఒక నిమిషం మౌనం పాటించా రు. ఇంకా వారు జీవించి ఉంటే మరెన్నో ఉ ద్యమాల కు నాంది పలికి మరెన్నో సాధించేవారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు, దోకూవర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, కొప్పెర జానకి రాములు, బచ్చల పద్మచారి, అడప ప్రవీణ్ కుమార్, గజ్జి సుధాకర్, లింగన బోయిన సతీష్, బత్తిని మధు గౌడ్, పమ్మి రవి, చెరుకుపల్లి నాగేశ్వర రావు, పెల్లూరి విజయకుమార్, బాసాటి హనుమంత రావు, బెల్లంకొండ నాగేశ్వరావు, దరిపల్లి వీరబాబు, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, తీగల రాము, రెడ్డిబోయిన వరలక్ష్మి, రచ్చ రామారావు, కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, కృష్ణవేణి, పద్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.